


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


మాజీ మంత్రి గాదె -కన్నుమూత




సంపుటి : 14 సంచిక : 151 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 31-05-2026 పేజీలు :12 వెల :03/-


## డీకే కు గవర్నర్ గ్రీన్ సిగ్నల్

కర్ణాటకలో ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా మాజీ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ శనివారం నాడు అధికారికంగా ఆహ్వానించారు. బెంగళూరులోని లోక్‌భవన్‌లో జూన్ 3వ తేదీ మధ్యాహ్నం 4.05 గంటలకు రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు.కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (జుూ) నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా ఒక లేఖను గవర్నర్‌కు శివకుమార్ సమర్పించారు. దీంతో శివకుమార్, ఆయన మంత్రిమండలి సభ్యులను ప్రమాణస్వీకారానికి గవర్నర్ ఆహ్వానించినట్లు రాజ్‌భవన్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది.



అధికారికంగా డీకే ఎన్నికను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. డీకే పాలనా పగ్గాలు చేపట్టనుండటంతో తక్కిన రెండేళ్లు ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఈ తరుణంలో డీకే శివకుమార్ ఆనందం వ్యక్తం చేశారు. దింతో ప్రమాణ స్వీకరానికి ఆహ్వానించారు.

విధాన సౌధలో జరిగిన సీఎల్‌పీ సమావేశంలో డీకే శివకుమార్ ఏకగ్రీవంగా సీఎల్‌పీ నేతగా ఎన్నికయ్యారు. డీకే పేరును పార్టీ అధిష్ఠానం సూచించగా, సీఎల్‌పీ సమావేశంలో తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత డాక్టర్ జి.పరమేశ్వర ఆయన పేరును ప్రతిపాదించారు. దీనికి ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

## ఏపీకి అరుదైన ఘనత




దేశంలోనే తొలిసారిగా పథకం అమలు చేసే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్ అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అరుదైన ఘనత లభించింది. దేశంలోనే తొలిసారిగా పథకం అమలు చేయనున్న రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ మేరకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ స్టీరింగ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్‌కు సంబంధించిన 'స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్'కు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో విశాఖ ఐటీఐల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. ప్రముఖ ఉక్కు దిగ్గజం ఆర్సెలార్ మిట్టల్ భాగస్వామ్యంతో ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు.

## నేర నియంత్రణే లక్ష్యం

- జూన్ 1 నుంచి 'ఆపరేషన్ దండాయన్' అమలు.
- ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైం, మే 30 : నేర నియంత్రణే లక్ష్యంగా ప్రతి పోలీసు అధికారి పని చేయాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గంజాయి, మత్తుపదార్థాల నిర్మూలనకు గంజాయి అమ్మేవారిని, సేవిం చే వారిని గుర్తించేందుకు డ్రగ్స్ డిటెక్షన్ కిట్స్‌తో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌పై గట్టి నిఘా ఉంచాలని సూచించారు.



జూన్ 1 నుంచి 30 వరకు ఆపరేషన్ దండాయన్‌ను అమలు చేయాలన్నారు. లైంగిక నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎక్కువ కేసుల్లో నిందితులుగా ఉన్న సెక్సువల్ అఫెండర్లపై షీట్లు ఓపెన్ చేయాలని ఆదేశించారు. వారికి జియో ట్యాగింగ్ చేయాలని తెలిపారు. గత ఏడాది కాలంలో శిక్ష పడిన నేరస్థుల వివరాలు సేకరించి వారిపై నిఘా కొనసాగించాలన్నారు.సైబర్ మోసాలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి వెంటనే దర్యాప్తులు చేపట్టాలన్నారు.

## ఆఖర్లో అమ్మకాలు




రోజంతా లాభాల్లో కొనసాగిన ప్రామాణిక ఈక్విటీ సూచీలు.. ఆఖరి గంటలో అమ్మకాల కారణంగా నష్టాల్లో ముగిశాయి. రూపాయి పతనం, చమురు ధరల పెరుగుదల ఇందుకు... సెన్సెక్స్ 114 పాయింట్లు డౌన్.లాభాల్లో ట్రేడింగ్ ప్రారంభించిన సెన్సెక్స్.. ఒక దశలో 431.23 పాయింట్ల వరకు పెరిగి 75,746.27 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివర్లో రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహా ఇతర బ్లూచిప్ షేర్లలో అమ్మకాలతో సూచీ 114.19 పాయింట్ల నష్టంతో 75,200.85 వద్ద ముగిసింది. నిఫ్టీ 31.95 పాయింట్లు కోల్పోయి 23,618 వద్దకు జారుకుంది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.1.28 లక్షల కోట్లు పెరిగి రూ.459.65 లక్షల కోట్లకు చేరుకుంది.

## జనగణనలో జిల్లా టాప్



జనగణనలో అల్లూరి సీతారామరాజు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం దక్కింది. జిల్లాలోని పదకొండు మండలాల్లో 6,73,252 మందికి గానూ 7,30,047 మంది నమోదు చేశారు. దీంతో జిల్లాలో జనగణన 108 శాతంగా నమోదైంది. రాష్ట్రంలో అల్లూరి జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా.. రెండు, మూడు స్థానాల్లో ఎన్‌టీఆర్, తిరుపతి జిల్లాలున్నాయి. జిల్లాలో జనగణన మార్చి ఒకటో తేదీ నుంచి ప్రారంభమైంది. ఏప్రిల్ నెలలో ఎవరికి వారు వ్యక్తిగతంగా తమ జనగణనను నమోదు చేసుకునేలా స్వీయ గణనకు అవకాశం కల్పించారు. మొబైల్, కంప్యూటర్ల ద్వారా స్వీయ గణనకు శ్రీకారం చుట్టారు. జనగణన మే నెల 30 నాటికి పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.

## టెట్‌ తప్పనిసరి



సర్వీసు టీచర్లకు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. పదోన్నతులు ఆశించే ప్రస్తుత ఉపాధ్యాయులతోసహా, ఉద్యోగంలో కొనసాగాలనుకునే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా టెట్‌లో ఉత్తీర్ణత సాధించాలని పునరుద్ఘాటించింది. గతేడాది ప్రతీ టీచర్ తప్పనిసరిగా టెట్‌పాస్ కావాలని, అప్పుడే ఉద్యోగోన్నతికి అర్హులని తేల్చింది. రెండేళ్లలోగా పాస్ కావాలని, లేదంటే సర్వీసు నుంచి తొలగించవచ్చని తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. కాగా సీనియర్ ఇన్ సర్వీసు టీచర్లు.. విద్యాహక్కు చట్టం 2010 నుంచి అమలులోకి వచ్చిందని, అంతకుముందు డీఎస్సీలో ఎంపికైనవారికి టెట్ నిబంధన పెట్టడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఫిటిషన్ వేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేలా ఉద్యమాలు చేపట్టారు. సుప్రీంలో రిట్ ఫిటిషన్ వేశారు. అక్కడ వాదోపవాదాలు ముగిసిన తర్వాత శుక్రవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. 1 నుంచి 8వ తరగతి వరకు బోధించే ప్రతీ టీచర్ టెట్ పాస్ కావాల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది. టెట్‌పై దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. టెట్ పాస్ కావడానికి గతంలో రెండేళ్ల సమయం ఇవ్వగా, తాజాగా మరో ఏడాది గడువు పొడిగించింది. 2028 ఆగస్టు 31వ తేదీలోగా టెట్ అర్హత సాధించాలని స్పష్టం చేసింది. 2010 ఆగస్టు 23కు ముందు నియమితులై, పదవీ విరమణకు ఐదేళ్ల కంటే ఎక్కువ సర్వీసు ఉన్న ఇన్ సర్వీసు ఉపాధ్యాయులందరికీ టెట్ తప్పనిసరి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు టెట్ నిర్వహించాలని పేర్కొంది. సర్వీసు టీచర్లకు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. పదోన్నతులు ఆశించే ప్రస్తుత ఉపాధ్యాయులతోసహా, ఉద్యోగంలో కొనసాగాలనుకునే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా టెట్‌లో ఉత్తీర్ణత సాధించాలని పునరుద్ఘాటించింది.జిల్లాలో 11,437 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరిలో 2010 డీఎస్సీ నుంచి ఎంపికైన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదు. నియమించిన ఉపాధ్యాయులకు మాత్రం టెట్ అవసరం. జిల్లాలో 1998 నుంచి 2003 వరకు నిర్వహించే డీఎస్సీల్లో ఎక్కువ ఉపాధ్యాయ పోస్టులను నియమించారు.

## పది వేల మందికి బడి పిలుపు

జిల్లాలో బడికి దూరంగా ఉన్న పది వేల మంది గిరిజన బాలల్ని విద్యాశాఖాధికారులు పాఠశాలల్లో చేర్పించారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలనే తపనతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ ప్రతి చిన్నారికి విద్యనందించాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఐదేళ్లు నిండిన బాలల్ని విధిగా పాఠశాలల్లో చేర్పించాలనే లక్ష్యంతో 'బడి పిలుస్తోంది' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీంతో రంగంలోకి దిగిన జిల్లా విద్యాశాఖాధికారులు వేసవి సెలవుల్లో పాఠశాలల వారీగా ఐదేళ్లు నిండి విద్యకు దూరంగా ఉన్న వారిని గుర్తించారు. అనంతరం వారిని సమీపంలోని పాఠశాలల్లో చేర్పించడం వంటి చర్యలు చేపట్టారు.



## ప్రజల భద్రతే ముఖ్యం

ప్రజల భద్రతే పరమావధిగా పోలీసులు పనిచేయాలని, బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం చేయడంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ తెలిపారు.

మాట్లాడుతున్న ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్



## పార్టీ పిలుపునిస్తే ముందుంటాం

రామగిరి, మే 30 : పార్టీ ఏ పిలుపునిచ్చినా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ముందుంటారని ఎమ్మెల్యే పరిటాలసునీత అన్నారు. వర్చ్యువల్‌గా జరిగిన మహానాడు కార్యక్రమం విజయవంతం కావడంపై ఆమె శుక్రవారం మండలంలోని వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మహానాడులో రాష్ట్రంలోనే రాప్తాడు 5వ స్థానంలో నిలవడంపై ఆమె హర్షం వ్యక్తంచేశారు. తరలివచ్చిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. 10 రోజుల నుంచి క్లస్టర్‌స్థాయిలో నాయకులందరూ కష్టపడ్డారని కితాబిచ్చారు.



## మండలంలోని పలు వరి విత్తన శుద్ధి కేంద్రాలను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

మండల పరిధిలోని పలు వరి విత్తన శుద్ధి కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా విత్తన శుద్ధి కేంద్రాలలో ప్రాసెసింగ్ రిజిస్టర్, డిస్పాచ్ రిజిస్టర్, బ్రీడర్ బిల్లులు, రైతు రషీదులు మరియు విత్తన నిల్వలను పరిశీలించడం జరిగింది. అదే విధంగా విత్తన నాణ్యత ప్రమాణాలను తెలుసుకోవడానికి 10 వరి నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపడం జరిగింది అని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అనుమతి పొందిన రకాలను మాత్రమే మార్కెటింగ్ చేసుకోవాలని ప్రాసెస్సింగ్ ప్లాంట్ రిజిస్టర్ , డిస్పాచ్ రిజిస్టర్, బ్రీడర్ మరియు ఫౌండేషన్ సీడ్ రిజిస్టర్ కచ్చితంగా ,సక్రమంగా నిర్వహించాలని, అదేవిధంగా విత్తనాలు ప్రోసెసింగ్ చేసేప్పుడు కల్తీలు లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, అదేవిధంగా ప్యాకింగ్ చేసేప్పుడు కూడా ఒక రకంలో ఇంకో రకం విత్తనాలు కలవకుండా జాగ్రత్త పడాలని, విత్తన బాగ్స్ పై ఆ రకం ప్రమాణాలు అన్ని ఉండేలా చూస్కోవాలని చెప్పడం జరిగింది. ప్రతి నెల స్టాక్ రిపోర్టు తప్పని సరిగా మండల వ్యవసాయాధికారి ద్వారా జిల్లా కార్యాలయానికి అందచేయలని చెప్పటం జరిగింది.విత్తన చట్టం 1966 కి అనుగుణంగా అన్ని పాటించి వ్యాపారం చేస్కోవాలని అలా లేనిచో విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.

## మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

**మండల టిడిపి కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి...**

**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల**



గడివేముల మండలంలో రెండు క్లస్టర్లలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం విజయవంతం కావడం తో మండల టిడిపి కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడివేముల మండలంలోని అన్ని గ్రామాల చెందిన టిడిపి పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు మహిళలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మహానాడు నిర్వహణలో అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని కొనియాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని గ్రామ వార్డు స్థాయి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నుండి మండల స్థాయి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల వరకు అందరూ ఐక్యమత్యంగా ఉండి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని మండల టిడిపి కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి అన్నారు. మహిళల సంక్షేమం, రక్షణ, ఆర్థిక అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. మహానాడు విజయవంతం కావడంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలలో కొత్త ఉత్సాహం నెలకొందని మరియు గడివేముల మండలం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం తోపాటు గ్రామాలు అభివృద్ధి జరిగాయని మండల టిడిపి కన్వీనర్ పద్ద దిలీప్ కుమార్ రెడ్డి తెలిపారు.

# మహిళలకు రాజకీయాలు అవసరమా అనే వైసీపీ గొడ్డలి పార్టీ వాళ్లకి బుద్ది చెప్పే రోజులు వచ్చాయి

**భవిష్యత్ తరాలకు గుర్తుండేలా మహిళలకు నారా లోకేష్ 33శాతం రిజర్వేషన్ ప్రకటన.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

తెలుగుదేశం పార్టీ మహానాడు ఇటీవల గొప్ప కనులపండువగా జరుపుకున్నామని, చరిత్రలోనే భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా, ఎన్ టీ ఆర్ స్ఫూర్తితో రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ 2026 మహానాడు వేదిక ద్వారా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించడం గొప్పదని, ఇది మరువలేని సంఘటనగా ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రంలో ఉచిత నేత్ర మెగా వైద్య శిబిరంను ప్రారంభించి మీడియా సమావేశంలో అన్నారు. ఎప్పుడు మహానాడు జరిగిన 5 లక్షల మంది కార్యకర్తలు పాల్గొనేవారని, ఈ మహానాడును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో డిజిటల్, హైబ్రిడ్ పద్ధతిలో క్లస్టర్లుగా ఏర్పాటు చేసి నిర్వహించగా 17 లక్షల మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నమోదు చేసుకొని హాజరై ప్రపంచ రికార్డ్ సృష్టించారని. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తితో, సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా మంత్రి నారా లోకేష్ మహిళలకు ఈ మహానాడు వేదిక ద్వారా 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని ప్రకటించడం మహిళా లోకం తరతరాలుగా గుర్తుండే సంఘటన అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కొందరు వైసీపీ గొడ్డలి పార్టీ నాయకులు మహిళలకు రాజకీయాలు ఎందుకు అంటున్నారని, వారికీ బుద్ధి వచ్చేలా, మహిళలు కేవలం ఓట్ల కోసం కాకుండా, నాయకత్వంగా రానించాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రకటించారన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్ టీ ఆర్ మహిళల కోసం టీడీపీని స్థాపించానన్నారని, మొట్టమొదట తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ నెలకొల్పి ఎన్ టీ ఆర్ మహిళల ఉన్నత చదువులకు బాట వేశారని, మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, ఆయన బాటలోనే ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక పురోగతికి పొదుపు ఉద్యమం చేపట్టి రాష్ట్రంలో 12 లక్షల డ్వాక్రా సంఘాలు, కోటి మందికి పైగా సభ్యులతో, డ్వాక్రా రుణాలు, వద్ధిలేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పిస్తూ మహిళా పారిశ్రామికవేత్తలుగా తయారు చేసి దేశంలోనే డ్వాక్రా సంఘాల్లో ఆదర్శ రాష్ట్రంగా సీఎం చంద్రబాబు నిలిపారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మహిళా చదువు కుటుంబ ఆర్ధికాభివృద్ధికి ధోహధ పడితే, మహిళలకు రాజకీయ నాయకత్వం అప్పగిస్తే మహిళా శక్తి చూపి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని మంత్రి నారా లోకేష్ ఉద్దేశ్యమని, మహిళల గౌరవాన్ని పెంపోందించేలా ఈ టీడీపీ మహానాడు నిలిచిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తాత ఎన్ టీ ఆర్, తండ్రి చంద్రబాబు ఆదర్శ బాటలో మంత్రి నారా లోకేష్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రకటన చేసి మహిళా పక్షపతిగా నిలిచారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లేక స్టాఫ్ నర్స్ వైద్యం








**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని స్థానిక శ్రీనివాస నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కొరత రోగులకు వెంటాడుతుంది. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ చక్రవర్తి డాక్టర్ లేని కొరతాను తీరుస్తూ రోగులకు వైద్యం అందిస్తున్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లేక సుమారు మూడు నెలల నుండి ఐదు నెలల అవుతుందని రోగులు వాపుతున్నారు. నంద్యాల మున్సిపాలిటీ కార్యాలయానికి కూతవేటు దూరంలో శ్రీనివాస్ సెంటర్లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లేని కొరత జిల్లా వైద్యశాఖ అధికారులకు తెలిసిన కూడా తెలియనట్టు గుడ్డిగా వ్యవహరిస్తున్నారని, అక్కడ డాక్టర్ ను నియమించడంలో అలసత్వం వహిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు రోగులు వాపోతున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ల కొరత రోగులకు వెంటాడుతున్న జిల్లా అధికారులు ఏమాత్రం స్పందన లేదని, మారుమూల ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితి ఏ మేరకు ఉంటుందో మేధావులకు, ప్రజలకు, రోగులకు అర్థం అవుతుందని రోగులు విమర్శించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నంద్యాల జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తనిఖీ చేసి డాక్టర్లు లేని సెంటర్లలో డాక్టర్లను నియమించి, రోగులకు మంచి వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలని రోగులు కోరుతున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి పట్ల సంతాపం



**సంతాపం తెలియజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**

**ఆదోని (పల్లె వెలుగు):**



నిన్న సాయంత్రం 7:30 గంటల సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆదోని మండలం గణేకల్లు గ్రామానికి చెందిన బల్లెకల్లు వీరేష్ మరియు తలారి మహేంద్ర మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆదోని మాజీ ఎమ్మెల్యే ఇన్‌చార్జ్ మీనాక్షి నాయుడు సోదరుడు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు, అలాగే భూపాల్ చౌదరి ఆదోని ఏరియా ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రి అధికారులతో పాటు సీఐ, ఎస్సై తో మాట్లాడారు. మృతదేహాలకు త్వరితగతిన పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా బల్లెకల్లు వీరేష్, తలారి మహేంద్ర అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. మృతుల ఆత్మలకు



శాంతి చేకూరాలి. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పొగ ఆరోగ్యానికి సెగ-పొగను వీడుదాం ప్రాణాన్ని నిలుపుధాం

**పల్లె వెలుగు మే 30 :**

పల్లె వెలుగు:పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచపొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ1987 నుండి నిర్వహిస్తుంది.ఆరోగ్యమే మహా భాగ్యం అనేది మన పెద్దలు చెప్పిన మాట కాని నేటి ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలి ఒత్తిడి క్షణకానందం కోసం అలవాటు చేసుకుంటున్న ధూమపాన వ్యసనం మనుషులను అకాల మృత్యువువైపు నడిపిస్తుంది.ప్రాణాంతక వ్యసనాలలో అగ్రస్థానంలో ఉన్నది పొగాకు.ప్రతి సంవత్సరం మే 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కేవలం ఒక క్యాలెండర్ తేది కాదు ఇది మానవాళిని పట్టి పీడుస్తున్న మహమ్మారిపై యుద్ధ ప్రకటన.2026 థీమ్.ఈ సంవత్సరం ప్రాధాన్యత నికోటిన్ ఆకర్షణను బట్టబయలు చేయడం నీకోటీన్ మరియు పొగాకు వ్యసనాన్ని అడ్డుకోవడం" అనే నినాదంతో ముందుకు వస్తుంది.సాంప్రదాయ సిగరెట్లు బీడిలతో పాటు నేడు మార్కెట్లోకి వస్తున్న ఈ సిగరెట్లు ఫ్లేవర్స్ నికోటిన్ పౌచులు యువతను ఫ్యాషన్ పేరుతో తప్పుతోవపట్టిస్తున్నాయి.హానికరమైన ధూమపానం నుండి యువతను రక్షించడం ఈ రోజు ఉద్దేశం.పొగాకు గుట్కావినియోగం,మరణాలు :సిగరెట్లు బీడీలు గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రతిఏటా ప్రపంచ వ్యాప్తంగా లక్షలాదిమంది క్యాన్సర్ గుండె జబ్బులు మరియు ప్రాంతక వ్యాధులతో మరణిస్తున్నారని వైద్య ఆరోగ్యసర్వేలువెల్లడిస్తున్నాయి.ప్రాణాంతక మరణాలను అరికట్టడం. యువత పొగాకు బారిన పడకుండా రక్షించడం. పొగాకు రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వాలు కృషి చేయడం.ప్రపంచపొగాకు వ్యతిరేక దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం.ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు:ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం ప్రతిఏటా ప్రపంచ వ్యాప్తంగా 80 లక్షల మంది పైగాపొగాకువాడకం వల్ల మరణిస్తున్నారు. భారత దేశంలో15 ఏళ్లకు పై బడిన వయసు వారిలో 24.34 కోట్ల మంది పొగాకు వినియో గిస్తున్నారు. పురుషులు 19.41 కోట్లు మంది మహిళలు 4.93 కోట్లు మంది ఉన్నారు.10.2 కోట్ల మంది ధూమపానం చేస్తున్నారు. పొగతాగే వారిలో పురుషులు 9.3 కోట్లు ఉండగా స్త్రీలు 72 లక్షలమంది ఉన్నారు.పోగాకు వినియోగం:గ్లోబల్ యూత్ టొబాకో సర్వే4:దేశవ్యాప్తంగా 13బి 15 ఏళ్ల వయసు బడిపిల్లల్లో 8.5 శాతం మంది పొగాకు వాడుతున్నట్లు కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ చేపట్టిన గ్లోబల్ యూత్ టొబాకో సర్వే4 లో తేలింది. మగ పిల్లల్లో 9.6 శాతం ఆడపిల్లల్లో 7.4 శాతం మంది పొగాకు ఉత్పత్తుల వాడుతున్నారు.29.5 శాతం మంది విద్యార్థులు పరోక్ష ధూమ పాన ప్రభావానికి లోనై పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొం టున్నారని గణాంకాలు తెలియచేస్తున్నాయి.ఇతరులు వదిలిన పొగ పీల్చడం



వల్ల పెరుగుతున్న మరణాలు:ఇందులో దారుణమైన విషయం ఏమిటంటే తాము స్వయంగా ధూమపానం చేయకపోయినా ఇతరులు వదిలిన పొగ పీల్చడం వల్ల దాదాపు 12 లక్షల మంది అమాయకులు మృత్యువాత పడుతున్నారు.భారత దేశంలో క్యాన్సర్ మరణాల్లో దాదాపు 50 శాతం పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయని వైద్య ఆరోగ్య సర్వేలు తెలుపుతున్నాయి.శరీరాన్ని గుళ్ళ చేసే నిశ్శబ్ద శత్రువు పొగాకు:పొగాకులో ఉండే నికోటిన్అనే రసాయనం మనిషిని బానిసగా మారుస్తుంది.పొగాకును నమలడం వల్ల శరీరంలో కలిగే నష్టాలు అపారం. నికోటిన్ వదిలేరసాయనం వల్ల నష్టాలు చాలా ఉన్నాయి . నీకోటిన్ వినియోగం వల్ల పలు ఆర్థిక సామాజిక విపత్తు లు సంభవించే ప్రమాదాలుఉన్నాయని,సామాజిక ఆర్థిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచంలో పొగ తాగే వారి సంఖ్య:డబ్ల్యూ హెచ్ ఓ నివేదిక ప్రకారం ప్రపంచంలో పొగతాగే వారి సంఖ్య 2000 సంవత్సరంలో 135 కోట్లు ఉండగా 2024 నాటికి 120 కోట్లకు తగ్గింది.ఈ సిగరెట్ల వాడకం ప్రజారోగ్యానికి పొగలి డబ్ల్యూ హెచ్ ఓ ఈ సిగరెట్ల వినియోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.నికోటిన్ ఉత్పత్తులను పెంచుకోవడానికి వ్యాపార సంస్థలు ఈ సిగరెట్ వ్యాప్తిని పెంచుతున్నాయి. సాధారణ సిగరెట్ తో పోలిస్తే ఈ సిగరెట్ 4 రెట్లు ఎక్కువ ప్రమాదకరమని పలు సర్వేల్లో తేలింది .ఈ సిగరెట్ల వినియోగాన్ని ప్రభుత్వాలు కట్టుదిట్టం చేయలేదనే ఆరోపణలు ఉన్నాయి.ఈ సిగరెట్లు ఆన్లైన్లో వివిధ రూపాల్లో విచ్చలవిడిగా లభిస్తూ ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.పిల్లలు యువకులు మొదటి సరదాగా ఈ సిగరెట్ వాడకానికి అలవాటుపడుతున్నారని పలు సర్వేలు పేర్కొంటున్నాయి.అనేక వైద్య ఆరోగ్య అంచనాల ప్రకారం ప్రతి పది మందిలో తొమ్మిది మంది 18 ఏళ్లలోపు వయసువారే ఉన్నారని తేలింది .చాలామంది పిల్లలు 11 ఏళ్ల వయసులోనే పొగాకు ఉత్పత్తుల ను వివిధ రూపాల్లో వినియోగిస్తున్నారని తేలింది.వ్యాపార సంస్థలు లాభాలు:వ్యాపార సంస్థలు తమ పొగాకు ఉత్పత్తులను అమ్ముకోవడానికి వివిధ ఆకర్షణీయమైన ప్రకటనల ద్వారా అమాయకులైన పిల్లలు యువతను ఆకర్షిస్తున్నాయి.మానవ వనరుల కొరత:ఈ సిగరెట్ వేప్ పెన్ ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా నికోటిన్ మత్తు కలిగించే ఇతర రసాయనాలను పీల్చే సంస్కృతి బడి పిల్లలో పెరిగిపోతుంది. దేశ భవిష్యత్తును కాపాడే భావి పౌరుల ఆరోగ్యం దెబ్బతింటుంది.బాలలు యువత ధూమపానం 'గుట్కా వినియోగం నుంచి దూరంగా ఉంచాలి.లేనిచో దేశాభివృద్ధికి దోహదపడే మానవ వనరుల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది.సిగరెట్ల ఉత్పత్తుల నిషేధ చట్టాలను అమలు చేయాలి:1)డబ్ల్యూ హెచ్ ఓ హెచ్చరికలను ప్రపంచ సభ్య దేశాల ప్రభుత్వాలు తుచ తప్పకుండా అమలు చేయాలి. 2)ప్రభుత్వంఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం సిగరెట్ల ఉత్పత్తుల నిషేదచట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలి. 3)బస్టాండ్లు 'రైల్వే స్టేషన్లు 'సినిమా థియేటర్లు వ్యాపార సముదాయాలలో బహిరంగ ప్రదేశాలలో పొగాకు సంబంధిత ఉత్పత్తుల విక్రయాలను ప్రకటనలను నిషేధించాలి. 4)విద్యాసంస్థల చుట్టూ వంద గజాల పరిధిలో ఉన్న దుకాణాల్లో షాపుల్లో పొగాకుసిగరెట్అమ్మరాదు.పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నిర్వహించే దుకాణాలు సంస్థల మీద చర్యలు చేపట్టాలి.5)పిల్లలకు మైనర్లకు సిగరెట్లు గుట్కాలను విక్రయించే వారిపై కఠిన చర్యలుతీసుకోవాలి. 6)ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన ఈ సిగరెట్చట్టాన్నిపూర్తిస్థాయిలో అమలు చేయాలి. 7)పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రభుత్వం ప్రచారంచేయాలి.8)విద్యాసంస్థల్లోసదస్సులునిర్వహించాలి.పాఠశాలలో కళాశాలలో పొగాకు వినియోగం వల్ల కలిగే నష్టాల మీద సదస్సులు సమావేశాలునిర్వహించాలి. కౌన్సిలింగ్ సెంటర్స్ఏర్పాటుచేయాలి.9)బహిరంగ ప్రదేశాలతో ధూమపానం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి.పొగాకు వల్ల కలిగే నష్టాలు,ఆరోగ్యసమస్యలు:పొగతాగడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు ఆర్థిక నష్టాల గురించి యువత కు కౌన్సిలింగ్ ఇవ్వాలి. హెల్ప్ లైన్ కేంద్రాలు అందుబాటులో ఉంచాలి. ఆరోగ్యమే మహాభాగ్యం ధూమపానం నుండిమనల్నిమనంరక్షించుకోవాలి.సమాజాన్ని రక్షించాలి. ఇది సామాజిక బాధ్యత కేవలం పొగాకు నిషేధం పొగతాగడం ఒక్క.రోజు నినాదాలకే పరిమితం కాకూడదు.పొగ తాగడం శాశ్వతంగా తగ్గించాలి. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం రోజున పొగతాగమనిపొగవద్దుఆరోగ్యం ముద్దు.అని ప్రతిజ్ఞ చేయాలి.ప్రభుత్వం పౌరసమాజం స్వచ్ఛంద సంస్థలు పొగాకు రహిత సమాజ స్థాపనకు ఉద్యమించాలి.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కాలమిస్ట్ రచయిత కరీంనగర్

# ఘనంగా సిఐటియు 57వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కేసముద్రం, మే 30**

సిఐటియు 57వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్లో శనివారం సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు సిఐటియు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జయరాజు మాట్లాడుతూ సిఐటియు 1970 మే 30న ఆవిర్భావం నుండి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా కార్మికులు, ప్రజలు, రైతులు, సబ్బండ వర్గాల కోసం నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ముందంజలో ఉందనన్నారు. దేశాన్ని పాలించే నాయకులు కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం చెప్పినా కేంద్రం, రాష్ట్రంలో పాలించే నాయకులు పెడచెవిన పెడుతూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేబర్ కోడులను రద్దు చేసే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. రాబోయే కాలంలో కార్మికుల వేతనాల పెంపుకై, కార్మికుల హక్కుల కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ రాబోయే కాలంలో కార్మికుల వేతనాల పెంపుకై, కార్మికుల హక్కుల కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అధ్యక్షులు జాటోతు మంగీలాల్, కార్యదర్శి టేకుల శ్రీనివాస్, చుంచు కొమురయ్య, కొమ్ము భాస్కర్, కొంగర కవిత, మోరపాక సత్తమ్మ, దుర్గం మరియమ్మ, తేళ్ల సంజీవ, జాటోత్ వీరన్న, తోట శ్రీను, తేళ్ల సుజాత, మోరపాక యాకమ్మ, లింగాడపు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాలతో లక్షల వ్యాపారమా

**విద్య అంటే అంగట్లో దొరికే సరుకు కాదు**

**కార్పొరేట్ నారాయణ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి డి ఎస్ ఎఫ్, పిడిఎస్ఓ డిమాండ్.**




**ఆదోని (పల్లె వెలుగు):**

స్థానిక ఆదోని పట్టణంలో ఉన్నటువంటి నారాయణ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఎమ్మిగనూరు సర్కిల్లో ధర్నా.ఈ ధర్నా ను ఉద్దేశించి పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ సెలవు దినాల్లో కూడా అడ్మిషన్లు పేరుతో క్యాంపెయిన్ టీచర్లతో పని చేయించుకోవడం అలాగే ఎలాంటి సర్టిఫికెట్స్ లేకుండా ఆధార్ కార్డ్స్ తో అడ్మిషన్లు చేయించుకుంటూ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్,బూట్లు, మరియు అనేక రకాలుగా టెక్నో కోర్సులు మరియు ఒలంపియాడ్ పేర్లతో. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అధిక ఫీజులు ను దోపిడి చేస్తూ వసూలు చేస్తున్నారు అలాగే ప్రభుత్వ నిబంధనలను లెక్కచేయకుండా ఫీజులు పట్టిక కూడా లేకుండా ర్యాంకుల పేరుతో ప్రచారం చేసుకుంటూ విద్య అంటే అంగట్లో సరుకుగా మార్చడం జరిగింది. విద్యహక్కు చట్టాన్ని నీరు కారుస్తున్నటువంటి నారాయణ పాఠశాలపై తక్షణమే విద్యా అధికారులు చర్యలు తీసుకోవాలని పిడిఎస్ఓ ,డి ఎస్ ఎఫ్ విద్యాసంఘాలుగా విద్యాధికారులను కోరడమైనది.లేని ఎడల విద్యాధికారుల కార్యాలయం ముందు దశల వారి కార్యక్రమాలకు సిద్ధమవుతాం అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మల్లికార్జున, రంగస్వామి, విరేష్ ,ప్రవీణ్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**మహానంది, పల్లె వెలుగు**



ప్రతి ఒక్క కార్యకర్త బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం నందిపల్లె గ్రామంలో ముఖ్యఅతిథిగా పాల్గొని బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో పలువురు బిజెపిలో చేరారు. ఆయన మాట్లాడుతూ..ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, అ నేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. కార్యకర్తలు వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ సిద్ధాంతాలు,దేశ ప్రయోజనాల కోసమే పని చేయాలన్నారు. అనంతరం ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.శ్రీశైలం సర్ కన్వీనర్ పడకండ్ల నాగేశ్వరరావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల ధర ఢమాల్



జిల్లాలో ఆక్వా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రూ.లక్షల పెట్టుబడి పెట్టి సాగు చేసి తీరా అమ్ముకోవాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కేజీకి రూ.40దాకా పడిపోయిన వనామీ రకం రేటు.జిల్లాలో ఆక్వా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రూ.లక్షల పెట్టుబడి పెట్టి సాగు చేసి తీరా అమ్ముకోవాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వనామీ రొయ్యలను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రావ డం లేదు. ప్రస్తుతం జిల్లాలో వనామీ సాగు తక్కువగానే ఉన్నప్పటికీ ఆ కొద్ది రొయ్య లను కూడా అమ్ముకోవాలంటే రైతులు ఇబ్బందులు పడుతున్నారు.దీనికి తోడు పదిహేను రోజులుగా వనామీ రొయ్యల ధర కేజీ రూ.40 వరకూ పడిపోయింది. దీంతో పెట్టిన పెట్టుబడులు కూడా దక్కని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.

## ఏఐతో తగ్గే ఉద్యోగావకాశాలు -భారతీయ యువత అభిప్రాయం ఇదే



**పల్లె వెలుగు మే 30:**

ఏఐపై యూనివర్సిటీ విద్యార్థులు, పట్టభద్రుల అభిప్రాయం ఏంటో తెలుసుకునేందుకు సీఎఫ్ఏ ఇన్‌స్టిట్యూట్ తాజాగా ఒక సర్వే నిర్వహించింది. ఇందులో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. నచ్చిన రంగంలో ఉద్యోగాలు పొందే అవకాశాలు ఏఐ వల్ల తగ్గుతాయని భారతీయ యువతలో 74 శాతం మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఎంచుకున్న రంగంలో విజయం సాధించేందుకు కావాల్సిన నైపుణ్యాలు కూడా తమవద్ద ఉన్నాయని మరో 93 శాతం మంది అభిప్రాయపడ్డారు. సీఎఫ్ఏ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన 2026 గ్రాడ్యుయేట్ ఔట్‌లుక్ సర్వేలో ఈ ఆసక్తికర అభిప్రాయాలు వెల్లడయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా యూనివర్సిటీ విద్యార్థులు, ఇటీవల చదువు పూర్తి చేసుకున్న వారి అభిప్రాయాలను ఈ సర్వేలో సేకరించారు. సర్వే ప్రకారం, భారతీయ పట్టభద్రుల్లో అత్యధిక శాతం మంది ఫైనాన్స్ రంగాన్ని ఎంచుకున్నారు. ఈ రంగంలో తమ కెరీర్‌కు ఢోకా లేదని 40 శాతం మంది చెప్పారు. ఐటీ రంగంపై ఇప్పటికీ 31 శాతం మంది ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. నచ్చిన రంగాల్లో ఉపాధి దొరుకుతుందన్న విశ్వాసం ఇతర దేశాల వారితో పోలిస్తే భారతీయ యువతలో ఎక్కువగా కనిపించినట్టు సర్వే తేల్చింది. ప్రస్తుత ఆర్థిక, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల్లో కూడా తమకు ఉద్యోగావకాశాలు ఉన్నాయని 83 శాతం మంది అభిప్రాయపడ్డారు. మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగం చేసేందుకు అత్యధిక శాతం మంది యువత ఆసక్తిని ప్రదర్శించారు. భారతీయ కంపెనీలు, స్టార్టప్స్, ప్రభుత్వ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న వారు కూడా చెప్పుకోదగ్గ సంఖ్యలోనే ఉన్నారు. ఏఐతో కలిగే ప్రభావంపై యువతలో అవగాహన ఉన్నట్టు కూడా సర్వే తేల్చింది. ఏఐ ఆధారిత రిక్రూట్‌మెంట్, పోటీ విషయంలో కూడా యువతలో కొంత ఆందోళన కనిపించింది. వృత్తిజీవితంలో ఏఐ వినియోగించేందుకు తాము సిద్ధంగానే ఉన్నామని సర్వేలో పాల్గొన్న 81 శాతం మంది చెప్పారు. జాబ్ మార్కెట్‌లో తమకు ఇతర అభ్యర్థులపై పైచేయి సాధించే అవకాశం ఏఐ వల్ల కలుగుతుందని మరో 56 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఏఐ జమానాలో మనుషుల మధ్య సంబంధాలు, సాఫ్ట్ స్కిల్స్‌కు ప్రాధాన్యం పెరిగిందని 92 శాతం మంది చెప్పారు.

## మోదీని రాహుల్ జయించగలడా



గత సార్వత్రిక ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకు యువ కాంగ్రెస్ శాసనసభ్యుడు ఒకరు నాకు తటస్థించారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీకి ఐదు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. నేను ఇవ్వగల సలహా ఒక్కటే...గత సార్వత్రిక ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకు యువ కాంగ్రెస్ శాసనసభ్యుడు ఒకరు నాకు తటస్థించారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీకి ఐదు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. నేను ఇవ్వగల సలహా ఒక్కటే ఉన్నదని చెప్పాను: వయనాడ్ నుంచి లోక్‌సభకు ప్రియాంకగాంధీ పోటీ చేయకూడదు. నా యీ సలహాను నిర్లక్ష్యం చేస్తారని నిశ్చితంగా చెప్పగలను అని ముక్తాయించాను.రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఆయన నాయకత్వం పట్ల విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా భాసించారు. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ జమీగా అయిపోవడంతో భారత్ జోడో యాత్ర సత్ఫలితాలు వ్యర్థమైపోయాయి. ప్రియాంకగాంధీ వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక వాగాడంబరం ప్రదర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను ప్రధానమంత్రి కాబోయే వ్యక్తి అని కీర్తించడం ప్రారంభించారు. దేశ రాజధాని న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనతో ఏకీభవించారు. రెండు సంవత్సరాల తరువాత వెనుతిరిగి చూస్తే వారి ఆనందోత్సాహాలు తొందరపాటుతో కూడుకున్నవని అనిపిస్తోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కేవలం ఒకే ఒక్క రాష్ట్రం కేరళలో మాత్రమే కాంగ్రెస్ విజయం సాధించింది. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. ఒకప్పుడు కాంగ్రెస్ ఏలుబడిలో ఉన్న గుజరాత్, మధ్యప్రదేశ్, హర్యానాలో బీజేపీ స్వతస్సిద్ధ పాలకపక్షంగా భాసిల్లుతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేకపోతున్నారు. 2008లో కాంగ్రెస్ నాయకత్వాన్ని ఆయన లాంఛనంగా చేపట్టినప్పుడు దేశ వ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శాసనసభ్యుల సంఖ్య 1204 నుంచి ఇప్పుడు 676కి పడిపోయింది. రాహుల్‌గాంధీని స్వయంగా కలిసి మాటా మంతీ జరిపాను. ఆయనతో నేను ఉత్తర ప్రత్యుత్తురాలూ సాగించాను. జవహర్‌లాల్ నెహ్రూ మునిమనవడు సద్వర్తనుడు, సందేహం లేదు. ఈ కొద్ది పాటి పరిచయం కూడా లేకపోయినప్పటికీ ఆయన పట్ల నాకు అపార సానుభూతి ఉండేది. ఆయన లోనైన వ్యక్తిగత విషాదాలే ఆ సానుభూతిని కలిగించాయి. యాభై ఐదు సంవత్సరాల వయసులో ఉన్న రాహుల్ తన తల్లి సంకల్పసాధనకు ఒక సాధనంగా మిగిలిపోయాడు. సోనియాగాంధీ ఆదేశం మేరకే ఆయన రాజకీయాలలో ప్రవేశించారనే విషయంలో ఎవరికీ సందేహం లేదు. ఆమె చెప్పిన విధంగానే కాంగ్రెస్‌కు సారథ్యం వహిస్తున్నారు.

# గాలివాన బీభత్సం

## నేలకొరిగిన ట్రాన్స్ ఫార్మర్లు, విరిగిపోయిన స్తంభాలు











**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 30:**

నల్లమల అడవి ప్రాంతానికి సమీపంలో ఉన్న గ్రామాలలో శనివారం మధ్యాహ్నం గాలివాన బీభత్సం సృష్టించింది. రోహిణి కార్తీ లో వేసవితాపంతో ఉడికెక్కిపోయిన ప్రజలకు శనివారం తెల్ల వారు జామున కురిసిన వర్షం కారణంగా ప్రజలు వేసవి తాపం నుండి సేద తీరారు. అయితే శనివారం మధ్యాహ్నం సోమయాజుల పల్లె, ఈర్నపాడు, కడమల కాలువ, వెంగల్ రెడ్డి పేట గ్రామాలలో, గాలి వాన బీభత్సం సృష్టించింది. ఈర్నపాడు గ్రామంలో వడ్డే నరసింహుడు ఇంటి వద్ద వందేళ్ళ వయసు కలిగిన వేప చెట్టు గాలివాన కారణంగా కూలిపోయింది. అయితే ఈ సంఘటనతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఇదే గ్రామంలో పోలేరమ్మ గుడి వెనుక, మినీ ట్రాన్స్ఫారం తో పాటు ఓ విద్యుత్ స్తంభం కూలిపోయింది. వెంగల్ రెడ్డి పేట గ్రామ పరిసరాల్లో అగ్రికల్చర్ కు సంబంధించిన ట్రాన్స్ఫారం కూలిపోయింది. కడమలకాలువ గ్రామంలో ని పొలాల్లో 9 విద్యుత్ స్తంభాలు వాలిపోయాయి. పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో పాటు, విద్యుత్ వైర్లు కూడా పొలాల్లోనే తెగిపోయాయి. వర్షం భారీగా పడటంతో పొలాల్లో నీళ్లు నిలిచిపోవడం తోపాటు, విద్యుత్ వైర్లు పొలాల్లో పడిపోయాయి. విద్యుత్ వైర్లు పొలాల్లో పడిపోవడంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. ఈర్నపాడు గ్రామంలో విద్యుత్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టడంలో తలమునకాలవుతూ ఉన్నారు. నల్లమల అడవి ప్రాంతంలో పొడిచిన వర్షాల కారణంగా, నంద్యాల నుండి11 కె.వి లైను ద్వారా బండి ఆత్మకూరుకు వచ్చే లైను లో అంతరాయం ఏర్పడింది. ట్రాన్స్కో సిబ్బంది అంతరాయానికి గురి గల కారణాలపై అన్వేషణ ప్రారంభించారు. ఆత్మకూరు 132 కెవి విద్యుత్ సబ్స్టేషన్ నుండి బండి ఆత్మకూరుకు విద్యుత్ సరఫరాను శనివారం సాయంత్రం పునరుద్ధరించే చర్యలు చేపట్టారు . గాలివాన బీభత్సం కారణంగా వ్యవసాయ రంగం రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. లెక్కలేనన్ని విద్యుత్ స్తంభాలు నేలకొరిగి పోవడంతో వాటిని పునరుద్ధరించేందుకు విద్యుత్ శాఖ అధికారులకు చాలా సమయం పట్టే అవకాశం ఉంది. విద్యుత్ ట్రాన్స్కో ఏ ఈ కంబగిరి, విద్యుత్ సిబ్బంది పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# మహానంది మండలంలో వరుణుడి ప్రతాపం





**భారీ వృక్షం కూలీ బంకు ధ్వంసం..**
**ఆదుకోలంటూ బాధితుడు ఆవేదన..**
**పొంగిపొర్లిన డ్రైనేజీ కాలువలు..**
**ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు..**



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలంలో వానదేవుడు ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో ప్రతాపం చూపించాడు. శనివారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి పొలాలు, లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలవృతమై జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈదురుగాలతో భారీ వర్షం కురవడంతో అరటి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.గాజులపల్లె గ్రామంలో ఏకధాటిగా ఉరుములు, మెరుపులు వస్తుండంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. మౌలాలి స్వామి దర్గా వద్ద భారీ వృక్షం నేలకూలి విద్యుత్ స్తంభం మీద పడటంతో విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఈ ప్రమాదంలో శేషు అనే వ్యక్తికి చెందిన బంకు,రేకుల షెడ్డు ధ్వంసం అయ్యాయి. అదే సమయంలో టీ తాగడానికి చాకలి ఈశ్వరయ్య అని వ్యక్తి రావడంతో చెట్టుకొమ్మలు తగిలి స్వల్ప గాయాలయ్యాయి. బంకు, సామాగ్రి ధ్వంసం కావడంతో బాధితుడు శేషు ఆవేధన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా దీనిపైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నాడని ఈ అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయారని ఆదుకోవాలంటూ వాపోయారు. దీంతో విద్యుత్ సరఫరాను వెంటనే నిలిపివేశారు. ఘటన స్థలానికి మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. పడిపోయిన విద్యుత్ స్తంభం స్థానంలో ఆఘర్ మిషన్తో నూతన స్తంభాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. భారీ వర్షానికి విద్యుత్ తీగలు, స్తంభాలు విరిగిపడి ఉంటే వెంటనే తెలియజేయాలని సమస్యను పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.మెట్ట, ఎస్సీ, ఓసి కాలనీలలో డ్రైనేజీ మురుగునీరు ముందుకు సాగే విధంగా లేకపోవడంతో పొంగిపొర్లి ఇళ్లల్లోకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పలు కాలనీలు చిత్తడిగా మారాయి. ఈ వర్షంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.భారీగా వీచిన ఈదురుగాలులకు అనేక చోట్ల వృక్షాలు నేలకూలాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. భారీ వర్షాలకు మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

# బడి పిలుస్తుంది - విద్యా చైతన్య రథం








**ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలి.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని మండలం లో "బడి పిలుస్తుంది" కార్యక్రమంలో భాగంగా విద్యా చైతన్య రథం ద్వారా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా 5 సంవత్సరాలు నిండిన విద్యార్థులను ఒకటో తరగతిలో చేర్పించాలని, అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 6వ తరగతిలో మరియు ఇతర విద్యార్థులు ఉన్నత తరగతుల్లో తప్పనిసరిగా చేరాలని తెలియజేశారు. బడి బయట ఉన్న ప్రతి చిన్నారిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ చైతన్య రథ కార్యక్రమంలో డిప్యూటీఇఓ రాజేంద్రప్రసాద్, సమగ్ర శిక్ష ఏ ఎం ఓ రఫిక్, మండల విద్యాధికారి ఇంద్రావతి (ఎంఈఓ-1), రంగన్న (ఎంఈఓ-2) పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు. వారితో పాటు సీఆర్పీలు మల్లికార్జున, బీచుపల్లి, అలాగే హుసేనప్ప (సి ఆర్ పి), ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐ ఈ ఆర్ టి శాంత కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజల్లో విద్యాపై చైతన్యం కల్పించడం జరిగింది. కార్యక్రమం ఎంతో ఘనంగా, చక్కగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు ఉచిత మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ మరియు ఉచిత బ్యాగులు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇంగ్లీష్ నేర్చుకోవడానికి డిక్షనరీలు కూడా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. చదువుతో పాటు ఆటలు, పాటలు, పోటీలు వంటి సహ పాఠ్య కార్యక్రమాలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు.

# సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు సేవలందించడం అభినందనీయం


**పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ .**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**




బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో, సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పనిచేసి పోలీసు సిబ్బంది పదవివీరమణ పొందడం అభినందనీయమని, మీ సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తెలిపారు. నేడు నంద్యాల జిల్లాలో రిటైర్మెంట్ కాబడిన పోలీసులకు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. నేడు పదవి విరమణ పొందిన వారి వివరాలు 1) వెంకట కృష్ణారెడ్డి. ఏ ఏ ఓ పరిపాలన విభాగం నంద్యాల జిల్లా 1986లో జిఆర్పి గుంతకల్ నందు జూనియర్ అసిస్టెంట్గా నియామకం పొంది 2008లో సీనియర్ అసిస్టెంట్ గా,2018లో ఆఫీస్ సూపరింటెండెంట్ గా, 2025లో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా పదోన్నతి పొందడం జరిగింది. ఏప్రిల్ 10. 2025 సంవత్సరంలో నంద్యాల జిల్లాకు బదిలీ కావడం జరిగింది. వెంకట కృష్ణారెడ్డి 40 సంవత్సరాల నాలుగు నెలల 29 రోజులు పోలీసు శాఖకు సేవలందించడం జరిగింది. 2)సలాం ఖాన్ , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నంద్యాల ట్రాఫిక్ 1987వ సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్ గా నియామకం పొంది ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో పనిచేయడం జరిగింది. 2010 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2014వ సంవత్సరంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా, 2022లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందడం జరిగింది. సలాం ఖాన్ సుమారు 39 సంవత్సరాలు పోలీస్ శాఖకు సేవలు అందించడం జరిగింది. 3). మాణిక్యమ్మ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నంద్యాల తాలూకా. 1991 వ సంవత్సరంలో కానిస్టేబుల్ గా నియామకం పొంది ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించడం జరిగింది. 2013 వ సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2019 సంవత్సరంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందడం జరిగింది. మాణిక్యమ్మ సుమారు 33 సంవత్సరాలు పోలీస్ శాఖకు సేవలందించడం జరిగింది. 4). నారాయణ ఏ .ఆర్ హెడ్ కానిస్టేబుల్ నంద్యాల జిల్లా. 1990 సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా నియామకం పొంది 200012లో హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందడం జరిగింది. నారాయణ సుమారు 36 సంవత్సరాలు పోలీస్ శాఖకు సేవలందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబద్దత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. మీరు సుదీర్ఘకాలం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పోలీసు శాఖకు సేవలందించడం ఎంతో గర్వంగా ఉందని,మీరందరూ పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు మాట్లాడుతూ మీరు పోలీసు శాఖలో నియామకం పొందినప్పటి నుండి ఇంతవరకు మంచి ఆరోగ్యంతో పోలీస్ శాఖకు సుదీర్ఘకాలం సేవలు అందించడం అభినందనీయం అన్నారు. మీ ముందున్న కాలంలో కూడా కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి , జిల్లా సాయుధ బలగాల డీఎస్పీ శ్రీనివాస్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా , సూర్యమౌళి , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్ బాబు ఆర్ ఎస్ ఐ లు పాల్గొన్నారు.

# కొత్త రాజకీయుల కలకలం




**పల్లె వెలుగు**

కాక్రోచ్ (బొద్దింక) అనే నామవాచకం ఒక చెడ్డ పదం లేదా దుర్భాష కాదు. బొద్దింకల దేహ మౌలిక నిర్మాణం ఇంచుమించు 200 మిలియన్ సంవత్సరాలుగా ఒకే తీరున ఉన్నదని, మూడు లక్షల సంవత్సరాల క్రితం ఆఫ్రికాలో హోమో సెపియన్స్ తొట్టతొలుత ఆవిర్భవించడానికి 199,700,000 సంవత్సరాలకు పూర్వమే బొద్దింకలు ఉనికిలో ఉన్నాయని వీకిపిడియా వెల్లడించింది. చెప్పవచ్చినదేమిటంటే ఈ ధరిత్రిపై మానవుల కంటే బొద్దింకలకే చాలా పురాతన చరిత్ర ఉన్నది. మనుగడ సాగించేందుకు మానవుల కంటే వాటికే తొలి హక్కు ఉన్నదనేది స్పష్టం. బొద్దింకలు కరవవని, కొరకవని, కాటువేయవని సైన్స్ ఎన్సైక్లోపీడియా తెలియజేసింది. బొద్దింకలపై దాడిచేసే వారిలా అవి ఎవరిపైన దాడి చేయవని ఆ విజ్ఞానసర్వస్వం పేర్కొంది. బొద్దింకల దేహాలపై సూక్ష్మజీవులు అపారంగా ఉంటాయి. బొద్దింకలూ వ్యాధులను సంక్రమింపజేస్తాయి. మానవుల శరీరాలు కూడా సూక్ష్మజీవులకు ఆశ్రయం కల్పించేవే. సరే, మానవులు వ్యాధులను, ముఖ్యంగా ముఖ్యంగా శత్రు సమూహాలలోని వారికి సంక్రమింపచేస్తారని మరి చెప్పనవసరం లేదు. కొంతమంది మానవులు ఇతర మానవులను పురుగులుగా చూసినట్టే కొంత మంది మనుషులు బొద్దింకలను పాకేపురుగులుగా, గగుర్పాటు కలిగించేవిగా చూస్తారు. కొద్ది రోజుల క్రితం ఒక పెద్ద మనిషి బొద్దింకలను కలత నిద్ర నుంచి మేల్కొలిపారు. అయితే ఆ వెన్వెంటనే తాను నకిలీ న్యాయశాస్త్ర డిగ్రీలతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారి గురించి వ్యాఖ్యానించానని ఆయన వివరణ ఇచ్చారు. చెడ్డ పేర్లతో పిలిచేందుకు నకిలీ న్యాయవాదులు అర్హులే. అయితే బొద్దింకలుగా మాత్రం వారిని పిలవకూడదని నేను సవినయంగా కోరుతున్నాను. ఆ పెద్ద మనిషి పుణ్యమా అని మేల్కొన్న అపూర్వ బొద్దింకలు చైతన్యశీలమయ్యాయి. కొన్ని బొద్దింకలు ఒక రాజకీయ పార్టీని స్థాపించాయి. సామాజిక మాధ్యమం ఎక్స్ హ్యాండిల్ నొకదాన్ని ప్రారంభించాయి. ఒక వెబ్సైట్ను సృష్టించాయి. ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్ నొకదాన్ని కూడాప్రారంభించాయి. చివరి గణన ప్రకారం ఈ బొద్దింకల హ్యాండిల్కు 2.20కోట్ల మంది అనుయాయులు ఉన్నారు. చైతన్యశీలమైన బొద్దింకలు ప్రతీకారానికి దిగాయి. కాక్రోచ్ జనతా పార్టీ అనే ఆన్లైన్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ డీప్కే అనే 30 ఏళ్ల యువకుడు ప్రారంభించిన ఎక్స్ హ్యాండిల్ బొద్దింకల ప్రతీకారచర్యలకు ఆలంబన అయింది. పర్యవసానంగా మానవుల్లోను కలకలం రేగింది. కొంత మంది వణికిపోయారు. కొల్హాపురి పాదరక్షలు ధరించేవారు మరీ అల్లాడిపోయారు. కాకపోతే. అపార సైనిక బలం ఉన్న భారతదేశ అత్యున్నత కార్యనిర్వాహణాధికారి ఆ ఎక్స్ హ్యాండిల్ను మూసివేయాలని అడగడమేమిటి? అభిజిత్ మన ఫ్రెన్మీ (ఫ్రెండ్ ఎనిమీ స్నేహితుడు శత్రువు) డోనాల్డ్ మహాశయుడి సంరక్షణలో ఉన్న ఒక అమెరికన్ విశ్వవిద్యాలయంలో 'పబ్లిక్ రిలేషన్స్'లో మాస్టర్స్ డిగ్రీ చేస్తున్నారు. ఏర్పాటు చేసిన సీజేపీ లక్ష్యాలు ఏమిటో ఆ పార్టీ వెబ్సైట్ ఇలా పేర్కొంది: 'బొద్దింక గుర్తింపును మేము సొంతం చేసుకుంటున్నాంయువత తమ గొంతు వినిపించేందుకు అదే అవసరమైతే...' వ్యవస్థ పరిగణనలోకి తీసుకోవడాన్ని మరచిపోయిన ప్రజలకు ప్రాతినిధ్యం వహించడమే తమ లక్ష్యమని సీజేపీ లక్ష్యమని అభిజిత్ స్పష్టం చేశారు. తన ఎక్స్ హ్యాండిల్కు 'సోమరిపోతుల, నిరుద్యోగుల గొంతు' అనే ట్యాన్లైన్ నిచ్చాడు. గాంధీ, అంబేద్కర్, నెహ్రూ నుంచి స్ఫూర్తి పొందిన యువకుడు అతడు. సీజేపీ మేనిఫెస్టో చదివిన వారిని నవ్విస్తుంది, ఆలోచింపచేస్తుంది. దేశ ప్రజలలో ముఖ్యంగా యువ మహిళలతో సహా యువతలో విస్తృతంగా నెలకొనివున్న నిరాశా నిస్పృహలు, అపనమ్మకాలు, ఆశాభంగాలపై సీజేపీ ఆధారపడుతోంది. ఈ విపరీత, పరిస్థితులకు కారణాలను నిశితంగా చూద్దాం. నిరుద్యోగిత: మొత్తం ప్రజల్లో నిరుద్యోగం రేటు 5.2శాతం; యువజనుల నిరుద్యోగం రేటు 16 నుంచి 17శాతం. శ్రామిక శక్తి 64.3 కోట్లు; ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొంటున్నవారు మొత్తం కార్మికులలో 60శాతం మంది మాత్రమే. మిగతా 40శాతం మంది అంటే 25 కోట్ల మంది బొద్దింకలు (క్షమించాలి). సమస్త బొద్దింకల ఓట్లను సీజేపీ కైవసం చేసుకోగలిగితే ప్రభుత్వాన్ని అదే ఏర్పాటు చేయడం ఖాయం (2024 లోక్సభ ఎన్నికలలో పోలయిన మొత్తం ఓట్లలో బీజేపీకి 23.6 కోట్లు, కాంగ్రెస్కు 13.7 కోట్లు లభించాయి). పెట్రోల్, డీజిల్: నిరంతర గమనమే బొద్దింకలకు జీవన వనరు. పెరిగిపోయిన ఇంధన ధరలు బొద్దింకల గమనాన్ని పరిమితం చేసింది. ఢిల్లీలో పెట్రోల్ ధర రూ.102.12 కాగా డీజిల్ ధర రూ.95.20. బీజేపీకి ఓటు వేసిన పాపానికి గాను కోల్కతా వాసులకు ఆ ధరలను వరుసగా రూ.113.51, రూ.99.82గా నిర్ణయించారు ఫ్యాక్టరీలలో ఉద్యోగాలు: బొద్దింకలు స్వతహాగా సోమరిపోతులు. ప్రతి ఉదయమూ ఇరుగు పొరుగు ప్రదేశాలలో శాఖా సమావేశానికి హాజరయ్యేందుకు త్వరగా లేచేందుకు శ్రద్ధ చూపనందున ప్రభుత్వోద్యోగాలకు వారు అనర్హులైపోయారు. ఇక వారికి అందుబాటులో ఉండే ఉద్యోగం ఫ్యాక్టరీ ఉద్యోగం. అధికారిక సమాచారం ప్రకారం మన దేశంలో 2,60,061 నమోదైన ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీలలో 1.95 కోట్ల ఉద్యోగాలు ఉన్నాయి. కృత్రిమ మేధ వినియోగం పెరిగిపోయినందున వాటిలో చాలా భాగం అనావశ్యకమైనవే. తత్కారణంగా 35 కోట్ల బొద్దింకలకు ఫ్యాక్టరీ ఉద్యోగం లభించే అవకాశం లేనే లేదు. మరి ఆ బొద్దింకలు ఆశాభంగానికి గురి కాకుండా ఎలా ఉంటాయి.కుటుంబ మద్దతు: బొద్దింకలను కుటుంబాలే పోషిస్తుంటాయి. ఇందుకు ప్రతిగా వారు నెలనెలా ఐదు కిలోల ఉచిత తిండిగింజలను కుటుంబానికి సమకూరుస్తుంటారు. కుటుంబాల రుణభారం జీడీపీలో 42శాతంగా ఉండగా పొదుపుల మొత్తం జీడీపీలో కేవలం 5 నుంచి 6శాతం మాత్రమే బొద్దింకలకు కుటుంబాల నుంచి నగదు సహాయం అందదు. నగదురహిత జీవులవి.

# దేశీయ ఆయుర్వేద దార్శనికుడు

పల్లె వెలుగు



సమాజానికి ఎంతో ఉపకారం చేసిన కొందరు పెద్దలు మహా నిశ్శబ్దంగా నిష్క్రమిస్తుంటారు. అటువంటి కోవకు చెందినవారే మోటూరి కృష్ణప్రసాద్ (64). ఈ నెల 19న ఆయన తనువు చాలించారు. బాల్య స్నేహితులు, కుటుంబసభ్యులు, వివిధ రంగాల ప్రముఖులు, వామపక్ష పార్టీల ప్రతినిధులు ఆయనకు అంతిమ నివాళులు అర్పించారు. ఆయుర్వేదంతో కొన్ని రకాల బయో మాలిక్యులర్ ఔషధాలు తయారుచేసిన మన కాలపు ధన్వంతరి. క్యాన్సర్‌కి, మోకాళ్ల నొప్పుల ఉపశమనానికి ఆయన విశేష ప్రయోగాలు చేసి ఔషధాలు రూపొందించారు. కరోనా కాలంలో మూలికా వైద్యంతో ఆయన సాధించిన అద్భుత ఫలితాల గురించి ఎంత చెప్పినా తక్కువే. కృష్ణప్రసాద్ తల్లి వెంకటరత్నమ్మ, తండ్రి అప్పలనర్సయ్య చౌదరి. వారి స్వస్థలం కృష్ణా జిల్లాలోని కొమరవోలు. కానీ స్థిరపడింది హైదరాబాద్‌లోని పురానాపూల్ ప్రాంతంలో. కృష్ణప్రసాద్ ఇక్కడే పుట్టి పెరిగారు. పాతబస్తీలోని సెంట్ మార్క్స్ బాయిస్ టౌన్ హైస్కూల్లో చదివారు. కోఠీలోని చైతన్య కళాశాలలో ఇంటర్ బైపీసీ చేశారు. ఆ సమయంలో ఏఐఎస్ఎఫ్‌లో చేరి చురుకైన కార్యకర్తగా వ్యవహరించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ స్పిన్నింగ్ మిల్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కొన్నాళ్లు వ్యవహరించారు. వివిధ రంగాల్లో అనేక కంపెనీలను నెలకొల్పిన కృష్ణప్రసాద్, ఆ తర్వాత 'ట్రైడెంట్ కంట్రోల్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థని స్థాపించి టాటా స్టీల్స్‌కి 'సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్' రిపోర్టులు తయారుచేసే బాధ్యతలు స్వీకరించారు. ఇలా ఒకటి కాదు- బహు రూపాల్లో ఆయన కృషి కొనసాగింది. నిజానికి ఆయన జీవనయానంలో 2008 అత్యంత కీలక సంవత్సరం. ఆ ఏడాది ఆయనకు డయాబెటిక్ న్యూరోపతి వచ్చి కదలలేని స్థితి వచ్చింది. దానికి సరైన మందులు లేక తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. సైన్స్ విద్యార్థి కావడంతో పాటు ప్రాచీన భారత ఆయుర్వేదం పట్ల అపారమైన గురి ఉండటంతో బయో మాలిక్యులర్ మెడిసిన్స్ దిశగా పరిశోధనలు మొదలుపెట్టారు. తనే లాబొరేటరీగా, తన శరీరమే క్లినికల్ ట్రయల్స్‌కి వేదికగా అనేక ప్రయోగాలు చేసి 2010 నాటికి మందు తయారుచేసి, వాడారు. మళ్లీ నడక వచ్చింది. తర్వాత ఆ మందు వాడిన ఎందరో కోలుకున్నారు. అలా ఆయుర్వేదంతో ప్రయాణం మొదలుపెట్టి క్యాన్సర్‌కి, కీళ్లనొప్పులకి ఉపశమన మందులు తయారుచేశారు. మంచి ఫలితాలతో పాటు ప్రచారమూ లభించింది. పేదలకు ఉచితంగా లేదా స్వల్ప రుసుముతో మందులు అందించాలన్నది ఆయన ప్రధాన ధ్యేయం. ఇదంతా ఒక ఎత్తయితే ప్రపంచంపై కొవిడ్ విజృంభణ మొదలు కాక ముందు అంటే- 2019 సెప్టెంబర్ ప్రాంతంలో కృష్ణప్రసాద్ సన్నిహితులు ఇద్దరికి జ్వరం,- దగ్గు-, తలపోటు-, ఒళ్లు నొప్పులు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంతకు ముందు వారు చైనాలో పర్యటించి వచ్చారు. కృష్ణప్రసాద్‌ని సంప్రదిస్తే ఆయన వారికి ఒక కషాయం తయారుచేసి ఇచ్చారు. అది బాగా పనిచేసింది. మూడు రోజుల్లోనే వారిద్దరూ పూర్తిగా కోలుకున్నారు. చైనా వెళ్లి వచ్చిన మరో ఐదారుగురు కూడా ఆ మందుతో తెరిపినపడ్డారు. 2019 చివరిలో చైనాని వణికించిన కరోనా వైరస్ 2020 జనవరి నాటికి ప్రపంచమంతా విస్తరించింది. మన దేశంలో లాక్‌డౌన్ ప్రకటించారు. జనజీవితం స్తంభించిపోయింది. కృష్ణప్రసాద్ తయారుచేసిన మందు కరోనా వైరస్‌ని తట్టుకునేలా రోగనిరోధక శక్తిని పెంచుతోందని ఆ నోటా ఆ నోటా తెలుసుకున్న చాలా మంది ఆ మందు వాడారు. ఉపశమనం కనిపించింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా కొవిడ్ మందుకి బాగా డిమాండ్ ఉందన్న విషయాన్ని కృష్ణప్రసాద్ గ్రహించారు. ప్రత్యేక శ్రద్ధతో అస్సాం, ఉత్తరాఖండ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు శేషాచలం వంటి దట్టమైన అడవుల నుంచి ఔషధ గుణాలున్న మూలికలు తెప్పించి భారీ స్థాయిలో ఉత్పత్తి మొదలుపెట్టారు. కొవిడ్ కిట్ రూపొందించారు. సన్నిహిత మిత్రుల సహకారంతో పంపిణీని చేపట్టారు. ఆయన తయారుచేసిన కొవిడ్ మందు సమర్థతని సీసీఎంబీ ధృవీకరించింది. కృష్ణప్రసాద్ స్వయంగా కొవిడ్ మందుల తయారీ కోసం 'బయోగ్రీన్ రెమిడీస్ ప్రైవేట్ లిమిటెడ్', 'మెడ్యూర్' అనే కంపెనీలు స్థాపించారు. సొంత వనరులు ఉపయోగించి మందులు తయారుచేసి తన మిత్రబృందం ద్వారా పంపిణీ చేశారు. ఎవరికి వారు సొంత ఖర్చులతో అనేక ప్రాంతాలకు వెళ్లి కొవిడ్ నివారణ మందులు అందజేసేవారు. లాక్‌డౌన్‌లో రవాణాకి అనుమతులు ఉన్న వాహనాల డ్రైవర్లు, గూడ్స్ ట్రైన్ డ్రైవర్లు, గార్డుల ద్వారా కూడా పంపిణీ చేసేవారు. కొవిడ్ పాసులు సంపాదించి సొంత వాహనాల్లో తిరుగుతూ మందులు పంచేవారు. ఆసుపత్రుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్లకి కూడా ఈ మందు అందేలా చేశారు. వేలాది మందికి ఇదొక 'బయో వ్యాక్సిన్' మాదిరిగా పనిచేసింది. టాలీవుడ్‌కి చెందిన ఎందరో ప్రముఖులు ప్రత్యేకంగా ఫోన్ చేసి మరీ ఈ మందు తెప్పించుకుని వాడిన సందర్భాలున్నాయి. ఆయన తయారుచేసిన మందు 22 రకాల వైరస్‌ల ప్రభావాన్ని నియంత్రిస్తుందని కొందరు పరిశోధకులు చెప్పారు. ఏమీ ఆశించకుండానే ఇంత గొప్ప సేవ చేసిన కృష్ణప్రసాద్ లాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారు. గుండెపోటు వల్ల ఆయన మనందరికీ దూరమయ్యారు. మన దేశం కంటే ముందే ఇతర దేశాలవారు ఆయన ఘనతని గుర్తించారు. గత ఏడాది మలేసియా యూనివర్శిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. లండన్‌కి చెందిన ఒక సంస్థ ఆయనను 'బెస్ట్ బయో మాలిక్యులర్ మెడిసిన్స్ ఇన్వెంటర్' అనే అవార్డుతో సత్కరించింది. 'లివ్ లైఫ్ కింగ్ సైజ్' పేరుతో కృష్ణప్రసాద్ ఆంగ్లంలో ఓ పుస్తకం రాశారు. దానిని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆవిష్కరించారు. తన మిత్రబృందం ద్వారా పంపిణీ చేశారు. ఎవరికి వారు సొంత ఖర్చులతో అనేక ప్రాంతాలకు వెళ్లి కొవిడ్ నివారణ మందులు అందజేసేవారు. లాక్‌డౌన్‌లో రవాణాకి అనుమతులు ఉన్న వాహనాల డ్రైవర్లు, గూడ్స్ ట్రైన్ డ్రైవర్లు, గార్డుల ద్వారా కూడా పంపిణీ చేసేవారు. కొవిడ్ పాసులు సంపాదించి సొంత వాహనాల్లో తిరుగుతూ తను ఏ పనిలో ఉన్నా సరే సామాజిక ఉద్యమాలవైపు కృష్ణప్రసాద్ ఓ చూపు ఉంచేవారు. ఆ మధ్య ఖమ్మం జిల్లాలోని భూదాన్ భూముల పరిరక్షణ కోసం జరిపిన రౌండ్ టేబుల్ సమావేశంలో గట్టిగా గొంతెత్తారు. ఇండియన్ నేషనల్ యాక్టివిస్ట్స్ మూమెంట్ అనే సంస్థకి ఆయన జాతీయ అధ్యక్షులుగా కొనసాగారు. తన తండ్రి అప్పలనర్సయ్య చౌదరి 1942లో పశ్చిమబెంగాల్‌లోని ఖరగ్‌పూర్‌లో 'తెలుగు విద్యాపీఠం' పేరుతో ఏర్పాటుచేసిన పాఠశాలకి అనేక దఫాలు ఆర్థిక సాయం అందించారు. ఏ పార్శ్వం నుంచి చూసినా ఎన్నదగిన విశిష్ట వ్యక్తిత్వం కలిగిన కృష్ణప్రసాద్ ఆకస్మికంగా మన మధ్య నుంచి వెళ్లిపోవడం విషాదకరం.

# రోడ్డుపై విద్యుత్ స్తంభాలు -నిత్యం ప్రమాదాలే





స్తంభాన్ని ఢీకొన్న కారు.. వ్యక్తికి స్వల్ప గాయాలు

తృటిలో తప్పిన పెను ప్రమాదం. అధికారులు స్పందించండి..

మహానంది, పల్లె వెలుగు

మహానంది పుణ్యక్షేత్రం నుంచి ఎం సి ఫారం గ్రామానికి వెళ్లే రహదారి మార్గంలో రోడ్డుపై విద్యుత్తు స్తంభాలు ఉండటంతో ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. శనివారం తేజ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కారులో మహానందికి వస్తున్నారు. అదే సమయంలో ముందువైపు వెళుతున్న కారు పామును తప్పించబోయి బ్రేకులు వేయడంతో, ఆ కారును తప్పించబోయి స్తంభాన్ని ఢీకొట్టారని స్థానికులు తెలిపారు. దీంతో స్తంభం ఒరిగి పడగా, కారు ముందు భాగం దెబ్బతింది. కారులో బెలూన్లు తెరచుకోవడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. త్రూటీలో పెను ప్రమాదం తప్పింది. మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక,పలు రాష్ట్రాల నుంచి భక్తులు వేల సంఖ్యలో వస్తుంటారు. ఎదురు ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో విద్యుత్ స్తంభాలు రోడ్డు మీద అడ్డంగా ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు, భక్తులు వాపోతున్నారు. మహానంది క్షేత్రం నుంచి వ్యవసాయ కళాశాల వరకు రోడ్డు మధ్యలో స్తంభాలు ఉండడం వలన రాకపోకలు నిర్వహించే వాహనాలకు, ఎదురెదురుగా వచ్చే వాహనాలకు, ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు ఉన్నాయని, పలువురు ప్రయాణికులు, భక్తులు,గ్రామస్తులు వాపోతున్నారు.ఈ దారి వెంట ప్రయాణించే ప్రయాణికులకు దినదిన గండంగా మారింది.దీనిపై ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం పట్ల యువత తిరగబడాలి:

## శాప్ చైర్మన్ రవినాయుడు

పల్లె వెలుగు మే 30:

ఎన్నికల్లో ఓటమికి ప్రతీకారంగానే వైసీపీ డీఎస్సీపై కక్ష కట్టిందన్న రవినాయుడు పారదర్శక డీఎస్సీపై ఆరోపణలతో యువత జీవితాలతో ఆడుకోవద్దని హితవు స్పోర్ట్స్ కోటా భర్తీపై ఎటువంటి విచారణకైనా సిద్ధమని సవాల్ డ్రైవర్లతో గ్రూప్-1 పేపర్లు దిద్దించిన వైసిపికి డీఎస్సీపై మాట్లాడే అర్హత లేదని స్పష్టీకరణ?. గత ఎన్నికల్లో తమను ఓడించారన్న అక్కసుతోనే నిరుద్యోగ యువతపై వైసీపీ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అత్యంత పారదర్శకంగా నిర్వహించిన డీఎస్సీపై రాజకీయ దురుద్దేశంతో వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం పట్ల యువత తిరగబడాలని పిలుపునిచ్చారు. తిరుపతిలో "నిరుద్యోగ యువతపై గొడ్డలివేటు" పేరిట నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వెయ్యి మందికి పైగా టీచర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ.. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంతో డీఎస్సీలో ఎంపికైన టీచర్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, కష్టపడి ఉద్యోగాలు సాధించిన పేద కుటుంబాల యువత కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



"రాజకీయంగా మాతో తలపడాలి కానీ, యువత జీవితాలతో ఆడుకోవడం తగదు. ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని జగన్, ఎన్నికలకు రెండు నెలల ముందు అసమగ్ర డీఎస్సీ ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 150 రోజుల్లో 15,941 మందికి ఉద్యోగాలు ఇచ్చింది. దీన్ని అడ్డుకోవడానికి వైసీపీ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లి 150 కేసులు వేశారు" అని రవినాయుడు గుర్తుచేశారు. స్పోర్ట్స్ కోటాపై విచారణకు సిద్ధం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు అమ్ముకున్నారన్న ఆరోపణలను రవినాయుడు తీవ్రంగా ఖండించారు. క్రీడాకారులకు సర్టిఫికేట్లు ఇచ్చేది అసోసియేషన్లు, ఫెడరేషన్లేనని, వాటిని ధృవీకరించుకున్నాకే 427 పోస్టులు భర్తీ చేశామని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 3 శాతం స్పోర్ట్స్ కోటా అమలు చేస్తే దానిపై నిందలు వేయడం దారుణమన్నారు. తమ హయాంలో, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్పోర్ట్స్ కోటా నియామకాలపై ఎటువంటి విచారణకైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. యువత ఏకమై జగన్‌ను తరిమికొట్టాలి: ఎమ్మెల్సీ శ్రీకాంత్. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. లక్షలాది మంది యువత ఆశలపై విషం చిమ్ముతున్న జగన్మోహన్ రెడ్డి నరరూప రాక్షసుడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. యువత కష్టపడి సాధించిన ఉద్యోగాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని, రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఏకమై జగన్‌ను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. డ్రైవర్లతో పేపర్లు దిద్దించిన చరిత్ర మీది: ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి. మరో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. వైసిపి నేతలు యువత ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 పేపర్లను మంగళగిరి వద్ద హాయ్ ల్యాండ్‌లో డ్రైవర్లు, పనివాళ్లతో దిద్దించారని సంచలన ఆరోపణలు చేశారు. "అటువంటి చరిత్ర ఉన్న వైసీపీకి, పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించిన కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేసే నైతిక అర్హత ఉందా?" అని ఆయన నిలదీశారు. స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన వారి జాబితాను పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని, తప్పు జరిగిందని నిరూపిస్తే బహిరంగ క్షమాపణ చెబుతామని స్పష్టం చేశారు.

# ఖరీఫ్ సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు:

## మంత్రి కందుల దుర్గేష్

పల్లె వెలుగు మే 30:

మే 31 నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీరు విడుదల చేయాలని నిర్ణయం సాగునీటికి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామన్న దుర్గేష్ నాట్లు వేసుకునేందుకు రైతులు సిద్ధం కావాలని సూచన ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించేందుకు నీటిపారుదల సలహా మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం



కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ. 148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఏకమై జగన్‌ను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. డ్రైవర్లతో పేపర్లు దిద్దించిన చరిత్ర మీది: ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి. మరో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. వైసిపి నేతలు యువత ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా నిరుద్యోగ యువత ఏకమై జగన్‌ను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. డ్రైవర్లతో పేపర్లు దిద్దించిన చరిత్ర మీది: ఎమ్మెల్సీ మాట్లాడుతున్నారని విమర్శించారు. గత వైసిపి రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఏకమై జగన్‌ను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. డ్రైవర్లతో పేపర్లు దిద్దించిన చరిత్ర మీది: ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి. మరో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. వైసిపి నేతలు యువత ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. గత వైసిపి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి సూచించారు.

# డీఎస్సీ అత్యంత పారదర్శకం.. అక్రమాలకు ఆస్కారమే లేదు: ఏపీ విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్

**పల్లె వెలుగు మే 30:**

డీఎస్సీ నియామక ప్రక్రియపై పూర్తి స్పష్టతనిచ్చిన ఏపీ ప్రభుత్వం అక్రమాలకు తావులేని టీసీఎస్ ఐయాన్ ప్లాట్‌ఫామ్‌పైనే పరీక్షలు నిర్వహించామని వెల్లడి మానవ ప్రమేయానికి ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని వివరణ ఫలితాల జాబితాలు వెబ్‌సైట్ నుంచి తొలగించలేదని అపోహలను ఖండించిన విద్యాశాఖ కార్యదర్శి ప్రతి దశనూ అత్యంత పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేసిన కోన శశిధర్ ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియపై వస్తున్న అపోహలు, ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో స్పష్టతనిచ్చింది. ఈ మొత్తం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, పటిష్టమైన భద్రతా ప్రమాణాలతో జరిగిందని, అక్రమాలకు, అవకతవకలకు ఎలాంటి ఆస్కారం లేదని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణ నుంచి ఫలితాల వెల్లడి వరకు అనుసరించిన విధానాలను వివరంగా వెల్లడించారు. అక్రమాలకు తావులేని టీసీఎస్ ఐయాన్ ప్లాట్‌ఫామ్. డీఎస్సీ పరీక్షలను దేశంలో అత్యంత విశ్వసనీయమైన టీసీఎస్ ఐయాన్ ప్లాట్‌ఫామ్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానంలో (సీబీటీ) నిర్వహించామని శశిధర్ తెలిపారు. ఈ ప్లాట్‌ఫామ్‌లోనే ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌టీఏ, ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్‌తో పాటు పలు రాష్ట్రాల హైకోర్టులు కూడా నియామక పరీక్షలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేశారు. ఈ విధానంలో ప్రశ్నపత్రాలు 256-బిట్ ఎన్‌క్రిప్షన్ పద్ధతిలో పరీక్షా కేంద్రాలకు వెళతాయని, ప్రతి అభ్యర్థికి ప్రశ్నలు జంబుల్డ్ పద్ధతిలో వేర్వేరుగా వస్తాయని వివరించారు. దీనివల్ల మానవ ప్రమేయానికి గానీ, మ్యానిపులేట్ చేయడానికి గానీ ఎక్కడా అవకాశం లేదని, ఇప్పటివరకు ఈ ప్లాట్‌ఫామ్‌పై అలాంటి ఫిర్యాదులు రాలేదని ఆయన అన్నారు. ఇది పాత పద్ధతిలో ఓఎంఆర్ షీట్లపై పెన్సిల్‌తో రాసి, వాటిని స్కాన్ చేసే విధానం కాదని, పూర్తిగా ఆన్‌లైన్‌లో జరిగే పటిష్టమైన ప్రక్రియ అని తెలిపారు. పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ. రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాలతో పాటు, ఇతర రాష్ట్రాల్లోని హైదరాబాద్ వంటి నగరాల్లో కలిపి మొత్తం 154 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కేంద్రాలన్నింటినీ



ముందుగానే ప్రభుత్వ, టీసీఎస్ బృందాలు తనిఖీ చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే ఎంపిక చేశామని చెప్పారు. మార్చి 6 నుంచి ఏప్రిల్ 2 వరకు సుమారు 24 రోజుల పాటు 89 సెషన్లలో ఈ పరీక్షలు జరిగాయని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రభుత్వ, టీసీఎస్ ఇన్విజిలేటర్లతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని, అలాంటి సమాచారం కూడా తమ దృష్టికి రాలేదని స్పష్టం చేశారు. ఫలితాల ప్రకటనలో పూర్తి పారదర్శకత. ఫలితాల విషయంలో వస్తున్న వార్తలు అవాస్తవమని కోన శశిధర్ కొట్టిపారేశారు. పరీక్షలు ముగిసిన వెంటనే మే 5న ప్రాథమిక కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించామని, వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించి జూన్ 1న తుది కీ విడుదల చేశామని తెలిపారు. వేర్వేరు సెషన్లలో పరీక్షలు జరిగినందున, శాస్త్రీయమైన నార్మలైజేషన్ విధానంలో స్కోర్‌లను లెక్కించి, జూన్ 11న డీఎస్సీ స్కోర్లను, జూన్ 22న టెట్-డీఎస్సీ కలిపిన స్కోర్లను అన్ని జిల్లాల వారీగా వెబ్‌సైట్‌లో ప్రచురించామని చెప్పారు. ఆ జాబితాలు ఇప్పటికీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, వాటిని తొలగించారనడంలో వాస్తవం లేదని అన్నారు. కొందరికి మాత్రమే పంపారని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. దరఖాస్తుల నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వరకు ప్రారంభంలో దరఖాస్తు సమయంలోనే అన్ని సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలని నిబంధన పెట్టామని, అయితే అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో సమర్పించేలా వెసులుబాటు కల్పించామని శశిధర్ తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియ కూడా ఎక్కడా అవరోధాలు లేకుండా ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా జరిగిందని, అభ్యర్థుల సందేహాల నివృత్తికి ప్రతి జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామని

వివరించారు. మొత్తం మీద 16,347 పోస్టుల భర్తీకి సంబంధించిన ఈ డీఎస్సీ ప్రక్రియలో ప్రతి దశనూ అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి చేశామని కోన శశిధర్ స్పష్టం చేశారు.నిర్ధారించుకున్న తర్వాతే ఎంపిక చేశామని చెప్పారు. మార్చి 6 నుంచి ఏప్రిల్ 2 వరకు సుమారు 24 రోజుల పాటు 89 సెషన్లలో ఈ పరీక్షలు జరిగాయని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రభుత్వ, టీసీఎస్ ఇన్విజిలేటర్లతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని, అలాంటి సమాచారం కూడా తమ దృష్టికి రాలేదని స్పష్టం చేశారు. ఫలితాల ప్రకటనలో పూర్తి పారదర్శకత. ఫలితాల విషయంలో వస్తున్న వార్తలు అవాస్తవమని కోన శశిధర్ కొట్టిపారేశారు. పరీక్షలు ముగిసిన వెంటనే మే 5న ప్రాథమిక కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించామని, వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించి జూన్ 1న తుది కీ విడుదల చేశామని తెలిపారు. వేర్వేరు సెషన్లలో పరీక్షలు జరిగినందున, శాస్త్రీయమైన నార్మలైజేషన్ విధానంలో స్కోర్‌లను లెక్కించి, జూన్ 11న డీఎస్సీ స్కోర్లను, జూన్ 22న టెట్-డీఎస్సీ కలిపిన స్కోర్లను అన్ని జిల్లాల వారీగా వెబ్‌సైట్‌లో ప్రచురించామని చెప్పారు. ఆ జాబితాలు ఇప్పటికీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, వాటిని తొలగించారనడంలో వాస్తవం లేదని అన్నారు. కొందరికి మాత్రమే పంపారని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. దరఖాస్తుల నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వరకు ప్రారంభంలో దరఖాస్తు సమయంలోనే అన్ని సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలని నిబంధన పెట్టామని, అయితే అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో సమర్పించేలా వెసులుబాటు కల్పించామని శశిధర్ తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియ కూడా ఎక్కడా అవరోధాలు లేకుండా ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా జరిగిందని, అభ్యర్థుల సందేహాల నివృత్తికి ప్రతి జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. మొత్తం మీద 16,347 పోస్టుల భర్తీకి సంబంధించిన ఈ డీఎస్సీ ప్రక్రియలో ప్రతి దశనూ అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి చేశామని కోన శశిధర్ స్పష్టం చేశారు.

# సార్ ముందు మనసు విప్పి మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నా: బండ్ల గణేష్

**పల్లె వెలుగు మే 30:**

పవన్ కల్యాణ్ పై మరోసారి తన అభిమానాన్ని చాటుకున్న బండ్ల గణేష్. పవన్ గురించి మనసు విప్పి మాట్లాడే అవకాశం కోసం ఎదురుచూస్తున్నానని వెల్లడి. ఆయన గొప్పదనం, వ్యక్తిత్వం గురించి ప్రపంచానికి చెబుతానని వ్యాఖ్య. పదవులు కాదు, వ్యక్తిత్వమే ముఖ్యమని నిరూపించిన వ్యక్తి పవన్ అని కితాబు ప్రముఖ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ మరోసారి పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై తనకున్న ప్రగాఢ అభిమానాన్ని చాటుకున్నారు. పవన్ గురించి మనసు విప్పి మాట్లాడే అవకాశం కోసం తాను ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నానని ఆయన అన్నారు. ఆ రోజు వచ్చినప్పుడు పవన్ గొప్ప మనసు, వ్యక్తిత్వం గురించి తనకు తెలిసిన నిజాలను ప్రపంచం ముందు గర్వంగా చెబుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండ్ల గణేష్ మాట్లాడుతూ, "పవన్ కల్యాణ్ సార్ గురించి నాకు తెలిసిన నిజాలను, ఆయన క్యారెక్టర్‌ను, ఆయన నైజాన్ని ప్రపంచానికి చెప్పే అవకాశం కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నాను. పదవులు, హోదాలు కాదు.. మనిషి విలువ అతని ప్రవర్తన, మాట, మనసులో ఉంటుందని నిరూపించిన వ్యక్తి ఆయన" అని ప్రశంసించారు. అవాస్తవమని కోన శశిధర్ కొట్టిపారేశారు. పరీక్షలు ముగిసిన వెంటనే మే 5న ప్రాథమిక కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించామని, వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించి జూన్ 1న తుది కీ విడుదల చేశామని తెలిపారు. వేర్వేరు సెషన్లలో పరీక్షలు జరిగినందున, శాస్త్రీయమైన నార్మలైజేషన్ విధానంలో స్కోర్‌లను లెక్కించి, జూన్ 11న డీఎస్సీ స్కోర్లను, జూన్ 22న



టెట్-డీఎస్సీ కలిపిన స్కోర్లను అన్ని జిల్లాల వారీగా వెబ్‌సైట్‌లో ప్రచురించామని చెప్పారు. ఆ జాబితాలు ఇప్పటికీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, వాటిని తొలగించారనడంలో వాస్తవం లేదని అన్నారు. కొందరికి మాత్రమే పంపారని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. దరఖాస్తుల నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వరకు ప్రారంభంలో దరఖాస్తు సమయంలోనే అన్ని సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలని నిబంధన పెట్టామని, అయితే అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో సమర్పించేలా వెసులుబాటు కల్పించామని శశిధర్ తెలిపారు.అతని ప్రవర్తన, మాట, మనసులో ఉంటుందని నిరూపించిన వ్యక్తి ఆయన" అని ప్రశంసించారు. అవాస్తవమని కోన శశిధర్ కొట్టిపారేశారు. దరఖాస్తుల నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వరకు ప్రారంభంలో దరఖాస్తు సమయంలోనే అన్ని సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలని పరీక్షలు ముగిసిన వెంటనే మే 5న ప్రాథమిక కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించామని, వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించి జూన్ 1న తుది కీ విడుదల చేశామని తెలిపారు. వేర్వేరు సెషన్లలో పరీక్షలు జరిగినందున, శాస్త్రీయమైన నార్మలైజేషన్ విధానంలో స్కోర్‌లను లెక్కించి, జూన్ 11న డీఎస్సీ స్కోర్లను, జూన్ 22న టెట్-డీఎస్సీ కలిపిన స్కోర్లను అన్ని జిల్లాల వారీగా దరఖాస్తుల ప్రక్రియ కూడా ఎక్కడా అవరోధాలు లేకుండా ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా జరిగిందని, అభ్యర్థుల సందేహాల నివృత్తికి ప్రతి జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. మొత్తం మీద 16,347 పోస్టుల భర్తీకి సంబంధించిన ఈ డీఎస్సీ ప్రక్రియలో ప్రతి దశనూ అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి చేశామని కోన శశిధర్ స్పష్టం చేశారు.నిర్ధారించుకున్న తర్వాతే ఎంపిక చేశామని చెప్పారు. మార్చి 6 నుంచి ఏప్రిల్ 2 వరకు సుమారు 24 రోజుల పాటు 89 సెషన్లలో ఈ పరీక్షలు జరిగాయని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రభుత్వ, టీసీఎస్ ఇన్విజిలేటర్లతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని, అలాంటి సమాచారం కూడా తమ దృష్టికి రాలేదని స్పష్టం చేశారు. ఫలితాల ప్రకటనలో పూర్తి పారదర్శకత. ఫలితాల విషయంలో వస్తున్న వార్తలు అవాస్తవమని కోన శశిధర్ కొట్టిపారేశారు. పరీక్షలు ముగిసిన వెంటనే మే 5న ప్రాథమిక కీ విడుదల చేసి అలాంటి మహోన్నత వ్యక్తి గురించి తన హృదయంలో ఉన్న గౌరవాన్ని వ్యక్తపరిచే ఆ క్షణం కోసం వేచి చూస్తున్నట్లు బండ్ల గణేష్ తన వ్యాఖ్యల్లో తెలిపారు. పవన్ కల్యాణ్ పట్ల బండ్ల గణేష్ కు ఉన్న అభిమానం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పలు సందర్భాల్లో ఆయన పవన్ ను దేవుడిగా అభివర్ణించిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్ ఇవాళ నాయుడుపేటలోని జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను సందర్శించిన సందర్భంగా బండ్ల గణేష్ ఈ ట్వీట్ చేశారు.

# సంక్షోభం కాదు, ఇది 'సువర్ణా'వకాశం




ఇరాన్ యుద్ధం మహా అయితే కొన్ని వారాలపాటు జరుగుతుందని అనుకున్నాం. కానీ శాశ్వత పరిష్కారం కనుచూపులో కన్పించటం లేదు. ఈ విపత్కర పరిస్థితుల్లో మధ్యకాలిక, దీర్ఘకాల నియంత్రణ...ఇరాన్ యుద్ధం మహా అయితే కొన్ని వారాలపాటు జరుగుతుందని అనుకున్నాం. కానీ శాశ్వత పరిష్కారం కనుచూపులో కన్పించటం లేదు. ఈ విపత్కర పరిస్థితుల్లో మధ్యకాలిక, దీర్ఘకాల నియంత్రణ చర్యలపై దృష్టి సారించాలి. ఈ సంక్షోభం, రవాణాకు అంతరాయం ఇంకొన్ని వారాలు, నెలలు కొనసాగవచ్చు. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు మరిన్ని తలెత్తే అవకాశముంది. వాటికీ సిద్ధం కావాలి.మన తక్షణ సమస్య 2027 ఆర్థిక సంవత్సరానికి భారీ విదేశీ వాణిజ్య లోటును ఎదుర్కోవటం. ఇప్పటికే విదేశీ ద్రవ్య నిల్వలు హరించుకుపోతున్నాయి. చమురు, గ్యాస్ దిగుమతుల ఖర్చే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 230 బిలియన్ డాలర్ల దాకా అయ్యే అవకాశముంది. దీంతోపాటు, బంగారం పట్ల మోజు.. ఫారెక్స్ నిల్వల్ని ఖాళీ చేస్తోంది. గత మూడేళ్లలో 2,273 మెట్రిక్ టన్నుల పసిడిని దిగుమతి చేసుకున్నాం. ఇది ప్రపంచం మొత్తం బంగారం ఉత్పత్తిలో 25శాతం. ప్రస్తుత పసిడి ధరల ప్రకారం, గత మూడేళ్ల దిగుమతుల విలువ 336 బిలియన్‌డాలర్లు. 'సంక్షోభం వృథా చేసుకోకూడని గొప్ప అవకాశం' అంటారు ఆర్థిక శాస్త్ర నోబెల్ గ్రహీత పాల్ రోమర్. ప్రస్తుత సంక్షోభాన్ని మనం అవకాశంగా మలచుకోవాలి. ఈ నేపథ్యంలో.. బంగారం విషయంలో అందరికీ లాభదాయకమైన పరిష్కారాన్ని ప్రతిపాదిస్తున్నాను. భారత్‌లో బంగారం ఉత్పత్తి నామమాత్రంగానీ.. దిగుమతులు, నిల్వలు మాత్రం ప్రపంచంలోనే అత్యధికం. ఇందులో చాలావరకు ప్రయివేటు వ్యక్తుల వద్ద ఉన్నాయి. రోమన్ సామ్రాజ్యం కాలం నుంచి ఈ సంస్కృతి మన సమాజంలో భాగమైంది. మన దేశం విలాస సరుకుల్ని రోమ్‌కి భారీగా ఎగుమతి చేసేది. సుగంధ ద్రవ్యాలు, ముత్యాలు, ఏనుగు దంతాలు, నాజూకు వస్త్రాలు వంటివి. రుతుపవన ఆధారిత వాణిజ్య మార్గాలను ఇందుకు వినియోగించుకునేది. ఈ ఎగుమతుల నుంచి మనకు భారీ వాణిజ్య మిగులు లభించేది. ప్రతిగా బంగారం, వెండి, వజ్రవైఢూర్యాలు వంటివి పెద్దమొత్తంలో భారత్ దిగుమతి చేసుకునేది. ఈ వాణిజ్యంపై రోమ్‌లో ఆనాటి సుప్రసిద్ధ రచయిత, సేనానాయకుడు ప్లైనీ ది ఎల్డర్ (క్రీ.పూ 2379) పెద్ద ఫిర్యాదే చేశారు. రోమన్లకు విలాస వస్తువుల పట్ల మోజును ఆసరాగా చేసుకుని రోమ్ సామ్రాజ్యం నుంచి ఇండియా ప్రతి సంవత్సరం 100 మిలియన్ రోమన్ సిక్కాల (సెస్టర్లు అనే నాణేలు)ను కొల్లగొడుతోందని ఆక్షేపించారు. అలా దిగుమతులు మొదలైన కాలం నుంచి.. బంగారాన్ని దాచుకోవటం భారతీయ కుటుంబాలు, మత సంస్థలకు ఆనవాయితీగా మారింది. భారతీయుల వద్ద ఇప్పటికి 3540వేల మెట్రిక్ టన్నుల పసిడి ఉందని అంచనా. మానవ జాతి చరిత్రలో వెలికితీసిన మొత్తం బంగారంలో ఇది సుమారు 20శాతం. భారత్‌లో ఉన్న ఈ మొత్తం బంగారం విలువ ప్రస్తుత ధరల ప్రకారం 5 ట్రిలియన్‌డాలర్లు. మన సాంస్కృతిక పరంపరలో బంగారు నగలు భాగమైనా, ఆ పసిడి మన దేశంలో నగల తయారీకి ఉపయోగపడటం లేదు. దీంతో విదేశాల నుంచి ఏటా భారీ మొత్తాల్లో దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. పోనీ, డబ్బు రూపంలోకి మార్చి సమాజానికో, కుటుంబానికో అభివృద్ధి అవసరాలకు ఉపయోగపడే పెట్టుబడిగా మార్చుకోగలుగుతున్నామా అంటే అదీ లేదు. 98శాతం బంగారం ప్రజల వద్ద ఇళ్లలోనో, లాకర్లలోనో నిరుపయోగంగా ఉంది. రిజర్వు బ్యాంక్ వద్ద 880 మెట్రిక్ టన్నుల వరకు నిల్వలు ఉంటాయేమో. 2015లో ప్రవేశపెట్టిన గోల్డ్ మానిటైజేషన్ పథకం (జీఎంఎస్) కేవలం 37.81 మెట్రిక్ టన్నుల పసిడిని ఉత్పాదక అవసరాలకు మళ్లించింది. అదే ఏడాది తీసుకొచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్ (ఎస్‌జీబీ) రూ.72,000 కోట్లను మాత్రమే బాండ్లుగా మార్చగలిగింది. సభ్యుల పెట్టుబడి బాండ్ల ద్వారా పోగైన మొత్తం బంగారం సుమారు 147 మెట్రిక్ టన్నులు. ఇప్పుడు బంగారం ధర చుక్కలు తాకటంతో.. ప్రభుత్వ ఖజానాపై ఆ మేరకు భారం పడుతుంది. ఎస్‌జీబీ హామీల్ని నెరవేర్చటానికి అంచనాలకు మించి ఎక్కువ మొత్తాల్ని నష్టపోవాల్సి ఉంటుంది. ఇంత సంక్షోభంలోనూ ఖరీదైన దిగుమతుల అవసరం లేకుండా, దేశీయ అవసరాలకు మన వద్దే నిరుపయోగంగా నిల్వవుంచిన బంగారాన్ని వినియోగించలేమా? దేశంలో మౌలిక వసతులను, మన ఉత్పాదక శక్తిని పెంచే ప్రయివేటు ప్రాజెక్టులకు అవసరమైన నిధులను సమకూర్చుకోవటం కోసం భారీ బంగారం నిల్వల రూపంలో నిరుపయోగంగా ఉన్న ఈ పెట్టుబడిని ఉపయోగించలేమా ఎస్‌జీబీలో రిస్క్ ఉన్నమాట వాస్తవం. బాండ్‌కొనుగోలుదారులు నగదు చెల్లించి, వర్చువల్ (ఆన్‌లైన్) బంగారాన్ని కొనుగోలు చేస్తారు. బాండ్ విలువ మేరకు వడ్డీ అందుకుంటారు. గడువుతీరే సమయానికి బంగారానికి మార్కెట్‌లో ఎంత విలువ ఉంటే అంత మొత్తాన్నీ పొందే గ్యారంటీ ఉంటుంది. బాండ్‌ల ద్వారా కొనుగోలు చేసిన 147 మెట్రిక్ టన్నుల బంగారానికి ఇప్పటి మార్కెట్ రేటును చెల్లించాలంటే.. ప్రభుత్వం రూ.1,00,000 కోట్లు నష్టపోతుంది. కానీ, జీఎంఎస్ భిన్నమైనది. సరైనరీతిలో మెరుగుపరిస్తే జీఎంఎస్‌లో ప్రజలకు, ప్రభుత్వ ఖజానాకూ మంచి లాభావకాశాలున్నాయి. జీఎంఎస్‌లో తమ బంగారాన్ని యథాతథంగా (భౌతిక వస్తురూపంలో) ప్రజలు బ్యాంకులో డిపాజిట్ చేస్తారు. సురక్షితమైన వడ్డీ ఖాతాను ప్రారంభిస్తారు. ఏటా కొద్దిమొత్తం వడ్డీని ఆర్జిస్తారు. గడువు తీరాక, డిపాజిటర్‌కి బంగారాన్ని డబ్బు రూపంలోనో బంగారు కడ్డీలు, నాణేల రూపంలోనో వడ్డీతో సహా చెల్లిస్తారు. ఇందులో బ్యాంకులకు రిస్క్ చాలా తక్కువ. డిపాజిట్ చేసిన బంగారాన్ని కొంతమేర డిమాండ్‌ను బట్టి దేశీయ మార్కెట్‌కి మళ్లించవచ్చు. దీనివల్ల పసుపు లోహాన్ని దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఉండదు. విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని కోల్పోనక్కర్లేదు. ఈ పథకాన్ని గనక సులభతరం చేసి, డిపాజిట్‌దార్లకు తేలిగ్గా ఉండేలా ప్రక్రియను మారిస్తే.. బంగారాన్ని గణనీయ మొత్తంలో బ్యాంకులు ఆకర్షిస్తాయి.

# పాలకుల నిర్దేశాలే న్యాయ నిర్ణయాలా



'న్యాయవ్యవస్థ విశ్వసనీయత కోల్పోతే ఇక మిగిలేదేమీ ఉండదు. స్వతంత్ర న్యాయవ్యవస్థ రాజ్యాంగ జీవ లక్షణం. అది లేకపోతే.. న్యాయమూర్తులు ఉంటారు, కోర్టులు ఉంటాయి, తీర్పులు ఉంటాయి. అయితే వాటి హృదయమూ, ఆత్మ కనుమరుగైపోతాయి' అని జస్టిస్ ఉజ్జ్వల్ భుయాన్ (సుప్రీంకోర్టు న్యాయమూర్తి) అన్నారు. ఇటీవల పుణేలో వెలువరించిన ఒక స్మారకోపన్యాసంలో కేంద్ర ప్రభుత్వ అభీష్టం మేరకే ఒక హైకోర్టు న్యాయమూర్తిని బదిలీ చేస్తున్నామని కొలీజియం స్వయంగా తన మినిట్స్‌లో రికార్డు చేసిందని కూడా ఆయన వెల్లడించారు. రాజ్యాంగానికి నిబద్ధమై స్వతంత్రంగా వ్యవహరించాల్సిన న్యాయవ్యవస్థ ప్రభుత్వ ఒత్తిడికి లోనవుతూ పనిచేస్తోందని అనడానికి అది ఒక స్పష్టమైన నిదర్శనం. 'న్యాయవ్యవస్థ పార్టీ రాజకీయాలకు దూరంగా, దృఢ చిత్తంతో వ్యవహరించాలి. ప్రభుత్వంలో మార్పులకూ, న్యాయవ్యవస్థకూ ఏ మాత్రం సంబంధం ఉండకూడదు. అది అందరి పట్ల సదుద్దేశం, సానుభూతితో వ్యవహరించాలి కాని ఎవరి పక్షానా కొమ్ముకాయకూడదు' అని సుప్రీంకోర్టు ప్రారంభ సమావేశంలో తొలి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హరిలాల్ జె కానియా ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు గడిచిపోయాయి. అది ఎలా అమలువుతుందని సమీక్షించుకుంటే సర్వోన్నత న్యాయస్థానంలో ప్రమాణాలు సమున్నతమయ్యాయా లేక దిగజారిపోయాయా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. నిజానికి మన రిపబ్లిక్ చరిత్రలో మొదటి పాతికేళ్లవరకు న్యాయవ్యవస్థ తన ఉనికిని కాపాడుకునేందుకు, ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పరిధిని నిర్ణయించడంలో తన వంతు బాధ్యతను నిష్పాక్షికంగా నిర్వర్తించింది. ముఖ్యంగా అధికరణలు 14, 15, 19, 31లను సుప్రీంకోర్టు నిర్వచించింది. ప్రాథమిక హక్కులను మార్చేందుకు ఏ మాత్రం వీలు లేదని 1967లో గోలక్‌నాథ్ కేసులో స్పష్టం చేస్తే, రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంట్‌కు లేదని 1973లో కేశవానంద భారతి కేసులో మరింత తేటతెల్లం చేసింది. 1971లో అఖండమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన ఇందిరాగాంధీ న్యాయవ్యవస్థతో చెలగాటమాడారు. ఆమె చర్యలకు వత్తాసు పలికిన న్యాయవ్యవస్థ పతనానికి పరాకాష్ఠ ఏడీఎం జబల్పూర్ కేసు. వేలాది రాజకీయ ప్రత్యర్థులను, జర్నలిస్టులను అరెస్టు చేసినప్పుడు ప్రజలు తమ ప్రాథమిక హక్కులను కాపాడుకునేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చా అని అడిగితే సుప్రీంకోర్టు అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం అత్యంత దుర్మార్గమైన తీర్పు వెలువరించింది. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలకు ఆర్టికల్ 21 క్రింద జీవించే హక్కే లేదని ఆ ధర్మాసనంలోని నలుగురు న్యాయమూర్తులు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏఎన్ రే, జస్టిస్ పి.భగవతి, జస్టిస్ ఎంహెచ్ బేగ్, జస్టిస్ వై.వి.చంద్రచూడ్ (రెండేళ్ల క్రితం సీజేఐగా రిటైరైన డివై చంద్రచూడ్ తండ్రి) ఏకగ్రీవంగా తీర్పునిచ్చారు. 'ఎమర్జెన్సీ పేరిట కాల్చి చంపినా అడగకూడదంటారా?' అని ఈ కేసులో నిరసన తీర్పు చెప్పిన ఏకైక న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా ప్రశ్నించినప్పుడు 'మిలార్డ్, చట్టం అదే చెబుతున్నది' అని నాటి అటార్నీ జనరల్ జవాబిచ్చారట న్యాయవ్యవస్థ చరిత్రలో చీకటి రోజులు అనదగిన ఎమర్జెన్సీ తర్వాత సుప్రీంకోర్టు ఎన్నో ఆత్మవిమర్శలు చేసుకుంది. ఎన్నో దిద్దుబాటు చర్యలను తీసుకుంది. ఎమర్జెన్సీ వైఫల్యాలనుంచి ప్రజల దృష్టి మళ్లిస్తూ రాజ్యాంగమే సుప్రీం అని ప్రకటించింది. అనేక ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలకు అవకాశం కల్పించింది. జైలులో విచారణ లేకుండా కునారిల్లుతున్న వేలాది ఖైదీలను విడుదల చేసింది. కట్టుబానిసలను విముక్తి చేసింది. న్యాయవ్యవస్థలో నియమాకాలకు కొలీజియం పద్ధతిని ప్రవేశపెట్టింది. ముఖ్యంగా ప్రజల హక్కులను, పర్యావరణాన్ని, పనిచేసే మహిళల ప్రయోజనాలను పరిరక్షించింది. రాష్ట్ర ప్రభుత్వాలను ఇష్టారాజ్యంగా గద్దె దించడాన్ని అడ్డుకున్నది. చట్టసభల్లోనే ప్రభుత్వాలు మెజారిటీని నిరూపించుకోవాలని నిర్దేశించింది. వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీల ప్రయోజనాలకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులెన్నో. ఒక దశలో న్యాయవ్యవస్థ క్రియాశీలత అబ్బురపరిచేలా కనపడింది. ఇవాళ ఎమర్జెన్సీ రోజులు లేకపోవచ్చు. కాని న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతోందా అన్న అనుమానాలు వస్తున్నాయి. జస్టిస్ ఉజ్వల్ భుయాన్ లాంటి న్యాయమూర్తులే న్యాయవ్యవస్థ స్వతంత్రతలో ఎవరూ చొరబడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉన్నదని, న్యాయమూర్తుల రాజకీయ, సైద్ధాంతిక అభిప్రాయాలు బెంచ్‌లో నిర్ణయాలను ప్రభావితం చేయకూడదని అన్నారంటే తరిచి చూసుకోవాల్సిన అవసరం ఉన్నది.

# డీకేను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించిన గవర్నర్

**బెంగళూరు పల్లె వెలుగు మే 30 :**



కర్ణాటకలో ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా మాజీ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ శనివారంనాడు అధికారికంగా ఆహ్వానించారు. బెంగళూరులోని లోక్‌భవన్‌లో జూన్ 3వ తేదీ మధ్యాహ్నం 4.05 గంటలకు రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు.కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా ఒక లేఖను గవర్నర్‌కు శివకుమార్ సమర్పించారు. దీంతో శివకుమార్, ఆయన మంత్రిమండలి సభ్యులను ప్రమాణస్వీకారానికి గవర్నర్ ఆహ్వానించినట్టు రాజ్‌భవన్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది.దీనికి ముందు, విధాన సౌధలో జరిగిన సీఎల్‌పీ సమావేశంలో డీకే శివకుమార్ ఏకగ్రీవంగా సీఎల్‌పీ నేతగా ఎన్నికయ్యారు. డీకే పేరును పార్టీ అధిష్ఠానం సూచించగా, సీఎల్‌పీ సమావేశంలో తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత డాక్టర్ జి.పరమేశ్వర ఆయన పేరును ప్రతిపాదించారు.దీనికి ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అధికారికంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.

# హోర్ముజ్‌పై దిగ్బంధం ఎత్తివేత -1అమెరికా అధ్యక్షుడు సంకేతాలు

**పల్లె వెలుగు మే 30:**

పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడేలా, మరొక శాంతి ఒప్పందం కుదుర్చుకోడానికి అమెరికా-ఇరాన్ అడుగులు వేస్తున్నాయి. హోర్ముజ్ జలసంధిపై దిగ్బంధం ముగిసిందని తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. హోర్ముజ్‌పై దిగ్బంధం ఎత్తివేత!.. అమెరికా అధ్యక్షుడు సంకేతాలు. తుది ఒప్పందంపై త్వరలోనే ప్రకటన. ట్రంప్ ప్రకటనను ఖండించిన ఇరాన్. వాషింగ్టన్, మే 29: పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడేలా, మరొక శాంతి ఒప్పందం కుదుర్చుకోడానికి అమెరికా-ఇరాన్ అడుగులు వేస్తున్నాయి. హోర్ముజ్ జలసంధిపై దిగ్బంధం ముగిసిందని తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో కుదరనున్న ఒప్పందంలో భాగంగా హోర్ముజ్ జలసంధిలో నావికా దిగ్బంధాన్ని ఎత్తివేస్తామని ఆయన శుక్రవారం తెలిపారు. ఇరాన్‌తో చర్చల భవిష్యత్‌ను నిర్ణయించడానికి తాను వైట్‌హౌస్ సిట్యుయేషన్ రూమ్‌కు వెళ్తున్నట్టు ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ప్రకటించారు. ఒప్పందానికి ప్రాతిపదికగా నిలిచే కీలక షరతుల గురించి ఆయన వివరించారు. అణ్వాయుధం, అణు బాంబు ఎన్నడూ అభివృద్ధి చేయమని ఇరాన్ హామీఇవ్వాలి. హోర్ముజ్ జలసంధిని ఎలాంటి సుంకాలు లేకుండా, షరతులు విధించకుండా తెరవాలని అన్నారు. ఈ ప్రాంతంలో విధించిన నౌకా దిగ్బంధనాలు ఎత్తివేస్తామని, హోర్ముజ్‌లో చిక్కుకుపోయిన నౌకలు తమ గమ్య స్థానాలకు వెళ్లడం ప్రారంభించవచ్చునని అన్నారు.



గత ఏడాది ఇరాన్ అణు కేంద్రాలపై జరిగిన దాడులలో లక్ష్యంగా చేసుకున్న ప్రదేశాల కింద పాతిపెట్టి ఉన్న శుద్ధి చేసిన అణు పదార్థాన్ని నాశనం చేయడానికి ముందు ఇరాన్, అంతర్జాతీయ అణుశక్తి సంస్థ సమన్వయంలో అమెరికా దానిని వెలికి తీస్తుందని ఆయన పేర్కొన్నారు. హోర్ముజ్‌పై నియంత్రణ మాదే: ఇరాన్ ట్రంప్ ప్రకటన చేసిన కొద్ది నిమిషాలకే ఇరాన్ స్పందించింది. యూఎస్ నావికా దిగ్బంధనం ఎత్తివేసిన తర్వాతే హోర్ముజ్‌ను తిరిగి తెరుస్తామని, అదీ కూడా తమ షరతులు, పర్యవేక్షణతోనే కొనసాగుతుందని స్పష్టం చేసింది. అమెరికా యుద్ధ విమానాన్ని కూల్చేశాం. యూఎస్‌కు చెందిన యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్టు ఇరాన్ ప్రకటించింది. బుషెర్ ప్రావిన్స్‌లో జామ్ గవర్నరేట్‌లో దానిని కూల్చివేసినట్టు తెలిపింది. అయితే దీనిని అమెరికా ఖండించింది.పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం ఇప్పుడప్పుడే ముగిసేలా కనబడటం లేదు. ఇరాన్ తో కాల్పుల విరమణ పొడిగింపు, హర్మూజ్ జలసంధి లో దిగ్బంధనం ఎత్తివేతకు సంబంధించిన తాత్కాలిక ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయలేదు. దాంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చినట్లయ్యింది. ఇరాన్ తో తాత్కాలిక ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకునేందుకు శ్వేతసౌధం సిచ్యువేషన్ రూమ్‌లో ట్రంప్ తన సలహాదారులతో సమావేశమయ్యారు. దాదాపు రెండు గంటలపాటు వారు సమావేశమయ్యారు. అయినప్పటికీ ఒప్పందంపై ఎలాంటి పురోగతి లేదు. ఈ డీల్‌పై సంతకం చేయకుండానే ట్రంప్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ పరిణామాలపై వైట్‌హౌస్ అధికారి మాట్లాడుతూ.. ఇరాన్‌తో కుదిరే ఏ ఒప్పందమైనా అది అమెరికా కు మేలు చేసేదిగా ఉండాలని, టెహ్రాన్‌పై విధించే ఆంక్షలు, నిబంధనలపై ట్రంప్ సంతృప్తి చెందాలని అన్నారు. ఆ తర్వాతే అధ్యక్షుడు డీల్‌పై సంతకం చేస్తారని ఈ సందర్భంగా ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలు కలిగి ఉండకూడదని పేర్కొన్నారు. మరోవైపు డీల్ విషయంపై అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తెలిపారు. ఇంకా తుది ఒప్పందం ఖరారు కాలేదన్నారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కీలక వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఇరాన్‌తో యుద్ధం తిరిగి ప్రారంభించే సత్తా అగ్రరాజ్యానికి ఉందన్నారు. తమ ఆయుధ నిల్వలు నిండుగా ఉన్నాయన్నారు. ఇక అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా కీలక పోస్టు పెట్టింది. పశ్చిమాసియాలో తమ దళాలు అప్రమత్తంగా ఉన్నాయని తెలిపింది. దాంతో ఏ క్షణాన ఏం జరుగుతుందో అనే ఆందోళన నెలకొంది.

# 72 గంటల పాటు గ్యాంగ్ రేప్ అయిదుగురు అక్రమ వలసదారులు అరెస్టు

**పల్లె వెలుగు మే 30:**

రోమ్: ఇటలీలో ఓ టూరిస్టుపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆ ఘటనలో స్థానిక పోలీసులు అక్రమ వలసదారుల్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ అఘాయిత్యానికి చెందిన వివరాలు ఇలా ఉన్నాయి. కొలంబియాకు చెందిన 32 ఏళ్ల మహిళ.. ఇటలీ రాజధాని రోమ్‌కు టూరిస్టుగా వెళ్లింది. అయితే గత వారం ఓ రెస్టారెంట్‌లో ఒంటరిగా ఆమె డైనింగ్ చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి ఆమెను అప్రోచ్ అయ్యాడు. రోమ్‌లోని ఓ పాడుబడ్డ బిల్డింగ్‌లో అత్యాచార ఘటన జరిగింది. ఈ కేసులో అయిదుగురు వలసదారుల్ని అరెస్టు చేశారు. బాధితురాలిని 32 ఏళ్ల కొలంబియా టూరిస్టుగా గుర్తించారు. మత్తుపదార్థం కొనాలని భావిస్తున్నట్లు ఆ వ్యక్తితో ఆమె చెప్పింది. అయితే ఓ ప్లాన్ ప్రకారం ఆ వ్యక్తి ఆమెను నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లాడు. అక్కడ బలవంతంగా ఓ వ్యాన్‌లో ఆమెను ఎక్కించారు. ఆ




తర్వాత వాడకంలో లేని ఓ బిల్డింగ్‌కు తీసుకెళ్లారు. అయితే ఆ బిల్డింగ్‌లో సుమారు 22 మంది అక్రమ వలసదారులు ఉన్నట్లు ఇటలీ పోలీసులు పేర్కొన్నారు. ఆమె ఫోన్, గుర్తింపు డాక్యుమెంట్లను దోచుకెళ్లినట్లు విచారణలో తేలిందని పోలీసులు గుర్తించారు. అయితే మూడు రోజుల పాటు .. ఆ మహిళను బలవంతంగా రేప్ చేశారు. ఆమెకు డ్రగ్స్ ఇచ్చి.. బెదిరించారు. కానీ ఓ అవకాశం చిక్కడంతో ఆ మహిళ వారి కనుకప్పి అక్కడ నుంచి పరారీ అయ్యింది. అర్ధనగ్నంగా ఉన్న ఆమెను ఓ వ్యక్తి చూసి పోలీసులకు అలర్ట్ చేశాడు. ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆమె రక్తంలో నార్కోటిక్స్ ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఇమ్మిగ్రేషన్ అధికారులతో కలిసి పోలీసులు ఆ బిల్డింగ్‌లో రెయిడ్ నిర్వహించారు. కిడ్నాప్, డ్రగ్గింగ్, గ్యాంగ్ రేప్ ఆరోపణలపై ఆ సైట్ నుంచి అయిదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.ఆ బిల్డింగ్ వద్ద ఉన్న మరో 11 మంది వలసదారుల్ని డిపోర్టు చేశారు. అరెస్టు అయిన అయిదుగురు.. ఆఫ్రికా మూలాలు ఉన్న వ్యక్తులే. ఆఫ్రికా నుంచి మధ్యధర సముద్రం మార్గం ద్వారా ఇటలీలోకి అక్రమ వలసదారులు ప్రవేశిస్తున్నారు. ఏడాదికి సగటున 66 వేల మంది ప్రవేశిస్తున్నట్లు ఓ ఐక్యరాజ్యసమితి నివేదిక చెబుతోంది. ఇటీవల వలసదారులు నేరాలతో ఇటలీ అట్టుడుకుతోంది. వాళ్ల నేరాలు ఆ దేశంలో ఓ రాజకీయ సమస్యగా మారాయి. లైంగిక హింస కేసులు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# మరణాన్ని జయించేందుకు -పుతిన్ యాంటీ ఏజింగ్ ప్రాజెక్ట్

**పల్లె వెలుగు మే 30 :**

గత కొన్నేండ్లుగా రష్యా అధ్యక్షుడు పుతిన్ అమరత్వం గురించి మాట్లాడుతున్నారు. 73 ఏండ్ల వయసున్న పుతిన్ చావును ఎదురించి ఎక్కువ కాలం రష్యా అధ్యక్షుడిగా పనిచేయాలని ఆరాటపడుతున్నారు. ఇప్పటికే మనుషుల అవయవాలపై రష్యా సైంటిస్టులు ఎన్నో ప్రయోగాలు చేస్తున్నారు. మరణాన్ని జయించేందుకు.. పుతిన్ యాంటీ ఏజింగ్ ప్రాజెక్ట్. 26 బిలియన్ రూబుల్స్‌తో ప్లాన్ 3డీ ప్రింటింగ్‌తో జీవకణాల రూపకల్పన, అభివృద్ధి. మినీపిగ్స్‌లో మానవ అవయవాల పెంపు మాస్కో, మే 29 : గత కొన్నేండ్లుగా రష్యా అధ్యక్షుడు పుతిన్ అమరత్వం గురించి మాట్లాడుతున్నారు. 73 ఏండ్ల వయసున్న పుతిన్ చావును ఎదురించి ఎక్కువ కాలం రష్యా అధ్యక్షుడిగా పనిచేయాలని ఆరాటపడుతున్నారు. ఇప్పటికే మనుషుల అవయవాలపై రష్యా సైంటిస్టులు ఎన్నో ప్రయోగాలు చేస్తున్నారు. ఇప్పుడు చావును జయించేందుకు 26 బిలియన్ల రూబుల్స్ ఖర్చుతో 'యాంటీ- ఏజింగ్' ప్రాజెక్టును మొదలు పెట్టారు. 3డీ ప్రింటింగ్ ద్వారా జీవకణాలను సృష్టించి వాటిని డెవలప్ చేస్తారు. ఆ తర్వాత మినీ పిగ్స్‌లో మానవ అవయవాలను



పెంచుతారు. రాబోయే రోజుల్లో మనుషుల పూర్తి అవయవాలను కూడా మార్చేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందంట. మనుషులు మరణాన్ని వాయిదా వేసుకోవచ్చనేది పుతిన్ ఆలోచన. పుతిన్ కూతురు నేతృత్వంలో.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు పుతిన్ కూతురు మరియా, ప్రముఖ సైంటిస్టు మైఖేల్ కోవాచుక్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ ప్రాజెక్టు సక్సెస్ అయిన తర్వాత అవసరం అయితే మనుషుల పూర్తి అవయవాలను మినీ పిగ్స్‌లో పెంచే అవయవాలతో రీప్లేస్ చేయొచ్చని కోవాచుక్ మీడియాతో తెలిపారు. అయితే ఈ ప్రాజెక్టుపై రష్యాలో బయోప్రింటింగ్ వ్యవస్థ సృష్టించిన ప్రముఖ సైంటిస్టు అలెగ్జాండర్ ఓస్ట్రోవ్‌స్కీ అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు కేవలం కోరికల స్థాయిలోనే ఉందని.. కార్యరూపం దాల్చలేదన్నారు. ఇలా మార్చడం ద్వారా మనుషులు మరణాన్ని వాయిదా వేసుకోవచ్చనేది పుతిన్ ఆలోచన. పుతిన్ కూతురు నేతృత్వంలో.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు పుతిన్ కూతురు మరియా, ప్రముఖ సైంటిస్టు మైఖేల్ కోవాచుక్ నేతృత్వం వహిస్తున్నారు. రాబోయే రోజుల్లో మనుషుల పూర్తి అవయవాలను కూడా మార్చేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందంట. మనుషులు మరణాన్ని వాయిదా వేసుకోవచ్చనేది పుతిన్ ఆలోచన. పుతిన్ కూతురు నేతృత్వంలో.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు పుతిన్ కూతురు మరియా, ప్రముఖ సైంటిస్టు మైఖేల్ కోవాచుక్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ఈ ప్రాజెక్టు సక్సెస్ అయిన తర్వాత అవసరం అయితే మనుషుల పూర్తి అవయవాలను మినీ పిగ్స్‌లో పెంచే అవయవాలతో రీప్లేస్ చేయొచ్చని కోవాచుక్ మీడియాతో తెలిపారు. అయితే ఈ ప్రాజెక్టుపై రష్యాలో బయోప్రింటింగ్ వ్యవస్థ సృష్టించిన ప్రముఖ సైంటిస్టు అలెగ్జాండర్ ఓస్ట్రోవ్‌స్కీ అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు కేవలం కోరికల స్థాయిలోనే ఉందని.. కార్యరూపం దాల్చలేదన్నారు.

## “బడి పిలిస్తోంది“ విద్యా చైతన్య రథ కార్యక్రమం








**నందవరం పల్లె వెలుగు మే 30**

మండల కేంద్రమైన నందవరం నందు శనివారం “బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారులు గోవిందు రఘునాథ్ ల ఆధ్వర్యంలో విద్యా చైతన్య రథం ద్వారా ప్రధాన పురవీధుల గుండా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ సమగ్ర శిక్ష జిల్లా అకడమిక్ అసిస్టెంట్ మోనిటరింగ్ ఆఫీసర్ రఫిక్, మండల విద్యాధికారులు గోవిందు, రఘునాథ్ లు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా ఐదు సంవత్సరములు పూర్తయిన విద్యార్థులను ఒకటో తరగతిలో చేర్పించాలని, అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 6వ తరగతిలో మరియు ఇతర విద్యార్థులు ఉన్నత తరగతుల్లో తప్పనిసరిగా చేరాలని తెలియజేశారు. బడి బయట ఉన్న ప్రతి చిన్నారిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ విద్యార్థి చైతన్య రథ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వీరితోపాటు సిఆర్ఎంటి లు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అకాడమిక్ అసిస్టెంట్ మానిటరింగ్ అధికారి రఫిక్, గోవిందు, రఘునాథ్ లు మాట్లాడుతూ మాట్లాడుతూ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు ఉచిత మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ మరియు ఉచిత బ్యాగులు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇంగ్లీష్ నేర్చుకోవడానికి డిక్షనరీలు కూడా అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. చదువుతో పాటు ఆటలు, పాటల పోటీలు వంటి సహ పాఠ్య కార్యక్రమాలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అసిస్టెంట్ ఏఎమ్ఓ రఫిక్, మండల విద్యాధికారులు గోవిందు, రఘునాథ్, ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ప్రధానోపాధ్యాయులు ఎండి శ్రీనివాసులు, ముగతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరాజు, వివిధ గ్రామాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు ఉరుకుందు, అనిల్ కుమార్, పుల్లన్న, ఎమ్ఐ కోఆర్డినేటర్ ప్రసాద్, డేటా ఎంట్రీ ఆపరేటర్ శైలజ, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు సక్సెస్. చేసిన నాయకులకు సన్మానం





**నందవరం పల్లె వెలుగు మే 30**

ఇటీవల క్లస్టర్ -1 పరిధిలో నాగలదిన్నె గ్రామంలో జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఇందుకు నాగలదిన్నె గ్రామం టీడీపీ నాయకులకు మండల టీడీపీ అధ్యక్షుడు కాసీంవలి, క్లస్టర్ ఇంచార్జ్ కురువ వీరేష్, కో -క్లస్టర్ సుదీర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా పూలచింత టిడిపి నాయకుడు బండేగురుస్వామి, నాగలదిన్నె గ్రామ నాయకులు డా. ఈరన్న, జబ్బార్, తిమ్మప్ప, శాంతన్న, రవి, కిషోర్, గౌస్, మునాఫ్,వీరేష్, వడ్డే శీనులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కాసీంవలి మాట్లాడుతూఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ -1 పరిధిలో మహానాడును విజయవంతం చేసిన నాగలదిన్నె టీడీపీ నాయకులు, కార్యకర్తలతో గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్యక్తమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అందరూ కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, ఉదయ్ గౌడ్, వెంకటప్ప, సామెల్, కృష్ణ, సత్యారెడ్డి, మిట్టసోమాపురం ఎంపీటీసీ వీరేష్, కృష్ణ, జయరామ్, హనుమంతు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మరో పోరాటానికి నాంది జూన్ 2

**పల్లె వెలుగు మే 30:**

ప్రజల దశాబ్దాల ఆకాంక్షలు ఆవిష్కరించిన రోజు, కేసీఆర్ ఆమరణ దీక్షతో, సబ్బండ వర్గాల వీరోచిత పోరాటంతో, ప్రాణ త్యాగాలతో రాష్ట్రం సాధించిన చారిత్రక సందర్భం జూన్ 2. ముల్కీ ఉద్యమం నుంచి సకల జనుల సమ్మె వరకు ఉద్యమం వివిధ రూపాల్లో జరిగింది. ప్రజా సంఘాలు, ఉద్యోగులు, కవులు, కళాకారులు ఉద్యమించినా అంకితభావంతో నిలబడి పోరాడే రాజకీయ వ్యవస్థగా ఏర్పడలేదు. నిర్బంధాలు, లోపాయికారి ఒప్పందాలు, రాజకీయ పదవుల పందేరానికి తలొగ్గి నిరంతర ఉద్యమంగా కొనసాగలేదు. పదవుల కోసం వాడుకొనే ఒక వస్తువుగా తెలంగాణను కొందరు ఉపయోగించుకున్నారు. కానీ తెలంగాణ కోసం ఉద్యమించే రాజకీయ పార్టీ అవసరమని భావించి 2001లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారు. ఆ తర్వాత రాష్ట్ర సాధన వరకు మన కండ్ల ముందున్న చరిత్రనే. తెలంగాణ పేరెత్తితే నక్సలైట్‌గా చిత్రీకరించి, కాల్చి చంపడం, మాయం చేయడం, ఆట, పాటపైనా ఆంక్షలు విధించ కూడా బంద్ కావడం, ప్రశ్నిస్తే అణచివేతకు గురిచేయడం.. ఇదీ చంద్రబాబు ప్రభుత్వం హయాంలో నిర్బంధాల కొలిమిగా మారిన తెలంగాణ పరిస్థితి. అలాంటి సమయంలో ప్రభుత్వం విద్యుత్తు చార్జీలు పెంచి రైతుల నడ్డి విరిచింది. ఉద్యమించిన రైతులను బషీర్‌బాగ్‌లో పోలీసు తూటాలకు బలి చేసింది. ఆ సంక్షోభ సమయంలో సమరశంఖం పూరించారు కేసీఆర్. డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే పదవులతోపాటు టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, ప్రజాక్షేత్రంలో అడుగుబెట్టి పోరు నిర్మించారు. తెలంగాణ చరిత్రలో నిలిచిపోయేలా గొప్ప సాహసం చేసిన యోధుడు కేసీఆర్. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం వల్లనే కేసీఆర్‌కు పదవి వచ్చిందని కాంగ్రెస్, తమ మద్దతుతోనే రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని బీజేపీ కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నాయి. రెండు జాతీయ పార్టీలకు అవకాశం వచ్చినా, ఉద్యమాలు జరిగినా, ప్రజలు రాజకీయ వ్యక్తీకరణలు చేసినా తెలంగాణ ఇవ్వలేదు అని అందరికి తెలిసిందే. పైగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బీజేపీ విషం కక్కింది. ఇండియా, పాకిస్తాన్ విభజనతో పోల్చడం, తల్లిని చంపి శిశువు జన్మించిందని చెప్పడం, తలుపులు మూసి చీకట్లో బిల్లు ఆమోదించారని విమర్శించడం రాజ్యాంగ వ్యతిరేకం కాదా ఆర్టికల్ 3 ప్రకారం రాజ్యాంగబద్ధంగా జరిగిన ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేయడం దారుణం కాదా? విభజన చట్టంలో ఉన్న హామీలను



గాలికి వదిలేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షల పట్ల సోయి లేని బీజేపీకి తెలంగాణ రాష్ట్రంలో ఓటు అడిగే నైతిక హక్కు ఉన్నదా? చిన్న రాష్ట్రాలకు సహకారం అందించి ప్రగతిశీల రాష్ట్రంగా అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన కేంద్రం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా తెలంగాణకు ఎలాంటి ప్రత్యేక రాయితీలు ఇవ్వకుండా చట్టబద్ధంగా రావాల్సిన నిధులలో కోత పెట్టి సరిపెట్టుకొండని సలహాలు ఇచ్చే బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు 12 ఏండ్లుగా చేసింది ఏమీలేదు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వివిధ రూపాల్లో జరిగింది. 1969 లో విద్యార్థులు, ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషించారు. ఆ ఉద్యమంలో 369 మంది యువకులు పోలీస్ కాల్పుల్లో మరణించారు. తెలంగాణా ప్రజా సమితి పార్టీ అభ్యర్థులను 11 మందిని గెలిపించి పార్లమెంట్‌కు పంపితే, ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ పక్కదారి పట్టించింది. వివిధ ఒప్పందాలతో, హామీలతో రాజకీయ నాయకత్వాన్ని దారికి తెచ్చుకొని ఉద్యమాన్ని నీరుగార్చింది. ఒప్పందాలను గాలికి వదిలేసి తిరిగి కొద్ది కాలంలోనే తెలంగాణ బిడ్డలు తమ ప్రాంతంలోనే పరాయి బిడ్డలుగా బతికే అత్యంత విషాద పరిస్థితులు కల్పించారు, ముల్కీ రూల్స్ రద్దు చేశారు, ప్రెసిడెన్షియల్ చట్టం ప్రకారం 4 ఏండ్లు నివసిస్తే స్థానికులుగా నిర్ధారించి తెలంగాణ బిడ్డల హక్కులను కాలరాశారు. నిధులన్నీ ఆంధ్రా ప్రాంతానికే పరిమితం చేశారు, తెలంగాణలో ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేశారు, విద్య, వైద్యం, విద్యుత్తు లేకుండా చేశారు. తెలంగాణలో నీటి వసతి లేక వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లింది. బోర్ల మీద ఆధార పడ్డ రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారు. ఉద్యమం విఫలం కావడంతో అనేక మంది విద్యార్థులు వ్యవస్థల పట్ల విశ్వాసం సన్నగిల్లి, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్ని పోరాటాలు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆక్రోశంతో ఆవేదన చెంది నక్సల్బరీ ఉద్యమానికి ఆకర్షితులై అడవి బాట పట్టారు. ఇక తెలంగాణ రాష్ట్రం రాదని అనేక మంది రాజీ పడ్డారు. కానీ తెలంగాణ కవులు, మేధావులు, కళాకారులు భావజాల వ్యాప్తితో తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టారు. జయశంకర్ సార్, కొండా లక్ష్మణ్ బాపూజీ, కేశవరావుజాదవ్‌తోపాటు అనేక మంది తెలంగాణ రాష్ట్రం సాధ్యమనే విశ్వాసాన్ని నింపారు. ఆ నేపథ్యంలో టీఆర్ఎస్ ఆవిర్భావం తెలంగాణ ప్రజలకు కొండంత ధైర్యాన్ని ఇచ్చింది. ప్రశ్నించే స్వేచ్ఛ దొరికింది. రాజకీయ వ్యక్తీకరణకు వేదికగా నిలిచింది. కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ ఒక వైపు కేంద్ర ప్రభుత్వం, రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచుతూ, క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించింది. మరోవైపు అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోసం తీవ్ర ప్రయత్నాలు చేసి, దేశవ్యాప్తంగా 32 రాజకీయ పార్టీలను కూడగట్టింది. చివరకు ప్రజాభిప్రాయాన్ని బలంగా వినిపించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రి పదవులకు, ఎంపీ, ఎమ్మెల్యేల పదవులకు రాజీనామాలు చేసి ఉపఎన్నికలతో ఉద్యమం మరింత బలోపేతం చేసింది. సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్, సాగర హారం, పెన్‌డౌన్, సహాయ నిరాకరణ, సడక్ బంద్, చలో అసెంబ్లీ, సన్‌సద్ యాత్ర లాంటి వీరోచిత పోరాటాలు తెలంగాణ ఇవ్వాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్, బీజేపీ తెలంగాణ ఇవ్వలేదు. వీరోచిత పోరాటాలతో, అసమాన త్యాగాలతో, సబ్బండ వర్గాల సమరంతో, కేసీఆర్ ఆమరణ దీక్షతో తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు ఇచ్చిన తీర్పు తెలంగాణ స్వరూపాన్ని అన్ని రంగాల్లో మార్చే నిరంతర కృషి వల్లే నిరంతర విద్యుత్తు సాధ్యమైంది. నీళ్ల కోసం తండ్లాడిన తెలంగాణ సాగునీరు, తాగునీరు అందించడంలో అద్భుతాలు సృష్టించింది. వ్యవసాయం సంక్షోభం నుంచి విముక్తి పొంది, దేశానికి ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వమే రైతులకు అండగా నిలిచి, పెట్టుబడి సాయం రైతుబంధు ద్వారా అందించింది. ఇది కేసీఆర్ వినూత్న ఆలోచనకు నిదర్శనం. చిన్న రాష్ట్రాలు అభివృద్ధిని సాధించలేవు అని చెప్పిన విమర్శకులకు తెలంగాణ చెప్పిన జవాబు విస్మయానికి గురిచేసింది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమం దేశానికే రోల్ మాడల్ కావడం తెలంగాణ సాధించిన విజయం. 2023 ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. రెండున్నరేండ్లు గడిచినా హామీలు నెరవేర్చలేదు. అన్ని వర్గాలు తమ సమస్యల కోసం నిత్యం ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. రైతు పరిస్థితి దారుణంగా తయారైంది. రైతు బంధు లేదు, బోనస్ లేదు, కనీసం పండించిన పంటను కూడా కొనడంలేదు. అన్ని డిక్లరేషన్లు అటకెక్కాయి. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యమకారులు ఆగ్రహంగా ఉన్నారు.

# అక్షరాస్యతలో మహిళల ఘన విజయం

**బాల్య వివాహాల రహితగా పెద్దపల్లి జిల్లా**

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రకటన**

**- మహిళా భద్రతకు సమష్టి ప్రతిజ్ఞ**

**పెద్దపల్లి, మే 30 పల్లె వెలుగు**

జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన, మహిళా సాధికారత, అక్షరాస్యత పెంపు కోసం చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలు సాధించాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మహిళా వారోత్సవాల సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ కిశోర బాలికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. ఈ సందర్భంగా మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న బాలికలు, మహిళలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. ప్రజలతో చర్చించి, వారి సూచనలు స్వీకరించి రూపొందించే విధానాలే దీర్ఘకాలిక ఫలితాలను ఇస్తాయని పేర్కొన్నారు. మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచాలని సూచించారు. మహిళల అక్షరాస్యత పెంపు కోసం ఉల్లాస్ కార్యక్రమం కింద జిల్లాలోని మహిళా సంఘాల్లో చదువు రాని మహిళలను గుర్తించి ప్రత్యేక శిక్షణ అందించినట్లు కలెక్టర్ తెలిపారు. దాదాపు ఐదు వేల మంది వాలంటీర్ల సహకారంతో అక్షరాస్యత బోధించగా, మార్చిలో నిర్వహించిన పరీక్షలకు 34,620 మంది మహిళలు హాజరై వంద శాతం ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. ఇది



జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. జూలై నెలలో మరో 35 వేల మంది మహిళలకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్షరాస్యత కార్యక్రమం విజయవంతం కావడంలో అధికారులు, వాలంటీర్లు, మహిళా సంఘాల సభ్యులు కీలక పాత్ర పోషించారని కలెక్టర్ ప్రశంసించారు. మహిళలు చదువు నేర్చుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు రావడం సమాజాభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక పురోగతికి విద్యే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, 14 మండలాల పరిధిలోని 263 గ్రామ పంచాయతీల్లో బాల్య వివాహాలు జరగడం లేదని ధృవీకరిస్తూ జిల్లాను అధికారికంగా బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటించారు. బాల్య వివాహాల నిర్మూలనలో ప్రజల సహకారం, ఆత్మవిశ్వాసంతో ముందుకు రావడం సమాజాభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక పురోగతికి విద్యే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని మూడు అధికారుల కృషి కీలకంగా నిలిచిందని తెలిపారు. అక్షరాస్యత కార్యక్రమం విజయవంతం కావడంలో అధికారులు, వాలంటీర్లు, మహిళా



సంఘాల సభ్యులు కీలక పాత్ర పోషించారని కలెక్టర్ ప్రశంసించారు. మహిళలు చదువు నేర్చుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు రావడం సమాజాభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక పురోగతికి విద్యే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, 14 మండలాల పరిధిలోని 263 గ్రామ పంచాయతీల్లో బాల్య వివాహాలు జరగడం లేదని ధృవీకరిస్తూ జిల్లాను అధికారికంగా బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటించారు. బాల్య వివాహాల నిర్మూలనలో ప్రజల సహకారం, అధికారుల కృషి మహిళలపై అఘాయిత్యాలు, వేధింపులు, వివక్షను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మహిళల భద్రత, గౌరవ పరిరక్షణ కోసం కట్టుబడి పనిచేస్తామని కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళీందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ఇతర అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్నేహ కిశోర బాలికల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు



# అది సమర్థనీయం కాదు -అభిషేక్ బెనర్జీపై దాడిని ఖండించిన ఖర్గే

**పల్లె వెలుగు మే 30**

పశ్చిమబెంగాల్ లోని సోనార్‌పూర్ లో టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ పై ఇవాళ (శనివారం) జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఖండించారు. రాజకీయ భేదాభిప్రాయాలున్నంత మాత్రాన హింసకు దిగడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని తప్పుపట్టారు. పశ్చిమబెంగాల్ లోని సోనార్‌పూర్ లో టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ పై ఇవాళ (శనివారం) జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఖండించారు. రాజకీయ భేదాభిప్రాయాలున్నంత మాత్రాన హింసకు దిగడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని తప్పుపట్టారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన హింసాత్మక ఘటనల బాధితులను పరామర్శించేందుకు అభిషేక్ బెనర్జీ శనివారం సోనార్‌పూర్ వెళ్లారు. ఈ సందర్భంగా కొందరు ఆయనపై కోడి గుడ్లు, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిని తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎక్స్ వేదికగా ఖండించారు. ఆయనకు తగినంత పోలీసు భద్రత లేకపోవడాన్ని బట్టి బీజేపీ రాజకీయాలు, ప్రతీకారాలను అర్థం చేసుకోవచ్చని ఖర్గే వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రతిపక్ష నేతల భద్రత కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరోవైపు సమాజ్వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ కూడా అభిషేక్ బెనర్జీపై దాడిని ఖండించారు. తాము ఎంతటి ద్వేషపూరిత రాజకీయాలకైనా దిగగలమని ఈ దాడితో బీజేపీ రుజువు చేసిందని వ్యాఖ్యానించారు. కాగా, బీజేపీ



కార్యకర్తలే అభిషేక్‌పై దాడి చేశారని టీఎంసీ కాదని తప్పుపట్టారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన హింసాత్మక ఘటనల బాధితులను పరామర్శించేందుకు అభిషేక్ బెనర్జీ శనివారం సోనార్‌పూర్ వెళ్లారు. ఈ సందర్భంగా కొందరు ఆయనపై కోడి గుడ్లు, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిని తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎక్స్ వేదికగా ఖండించారు. ఆయనకు తగినంత పోలీసు భద్రత లేకపోవడాన్ని బట్టి బీజేపీ రాజకీయాలు, ప్రతీకారాలను అర్థం చేసుకోవచ్చని ఖర్గే వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రతిపక్ష నేతల భద్రత కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరోవైపు సమాజ్వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ కూడా అభిషేక్ బెనర్జీపై దాడిని ఖండించారు. తాము ఎంతటి ద్వేషపూరిత కాదని తప్పుపట్టారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన హింసాత్మక ఘటనల బాధితులను పరామర్శించేందుకు అభిషేక్ బెనర్జీ శనివారం సోనార్‌పూర్ వెళ్లారు. ఈ సందర్భంగా కొందరు ఆయనపై కోడి గుడ్లు, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిని తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎక్స్ వేదికగా ఖండించారు. ఆయనకు తగినంత పోలీసు భద్రత లేకపోవడాన్ని బట్టి బీజేపీ రాజకీయాలు, ప్రతీకారాలను అర్థం చేసుకోవచ్చని ఖర్గే వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రతిపక్ష నేతల భద్రత కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరోవైపు సమాజ్వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ కూడా అభిషేక్ బెనర్జీపై దాడిని ఖండించారు. తాము ఎంతటి ద్వేషపూరిత కాదని తప్పుపట్టారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన హింసాత్మక ఘటనల బాధితులను పరామర్శించేందుకు అభిషేక్ బెనర్జీ శనివారం సోనార్‌పూర్ వెళ్లారు. ఈ సందర్భంగా కొందరు ఆయనపై కోడి గుడ్లు, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిని తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎక్స్ వేదికగా ఖండించారు. ఆయనకు తగినంత పోలీసు భద్రత లేకపోవడాన్ని బట్టి బీజేపీ రాజకీయాలు, ప్రతీకారాలను అర్థం చేసుకోవచ్చని ఖర్గే వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రతిపక్ష నేతల భద్రత కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరోవైపు సమాజ్వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ కూడా అభిషేక్ బెనర్జీపై దాడిని ఖండించారు. తాము ఎంతటి ద్వేషపూరిత ఆరోపించింది.

# కర్ణాటక ముఖ్యమంత్రి గా పగ్గాలు చేపట్టబోతున్న డీకే శివకుమార్

**పల్లె వెలుగు మే 30**

కర్ణాటక ముఖ్యమంత్రి గా పగ్గాలు చేపట్టబోతున్న డీకే శివకుమార్ తన క్యాబినెట్‌లో నలుగురు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనకు నో చెప్పారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ విషయంలో తన నిర్ణయాన్ని ఆయన అధిష్టానానికి తెలియజేశారు. తన క్యాబినెట్‌లో నలుగురు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనకు నో చెప్పారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ విషయంలో తన నిర్ణయాన్ని ఆయన అధిష్టానానికి తెలియజేశారు. కర్ణాటక కాంగ్రెస్ లో చాలామంది సీనియర్లు ఉన్నందున కొందరిని మాత్రమే ఉపముఖ్యమంత్రులుగా ఎంపిక చేయడంవల్ల పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి తలెత్తవచ్చని పార్టీకి ఆయన వివరించినట్టు తెలుస్తోంది. సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకోవడంతో కర్ణాటకలో అధికార పంపకాలకు సంబంధించిన ఒప్పందంపై చాలాకాలంగా వినిపిస్తున్న ఊహాగానాలకు తెరపడింది. జూన్ 3న డీకే శివకుమార్ కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు, పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంపై సీనియర్ నేతలతో పార్టీ అధిష్ఠానం సంప్రదింపులు సాగిస్తోంది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా శివకుమార్‌ను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. కాగా జూన్ 3న డీకే శివకుమార్‌తోపాటు కొద్దిమంది మాత్రమే మంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని తెలుస్తోంది. రాష్ట్ర నాయకత్వం, కాంగ్రెస్ అధిష్ఠానం మధ్య సంప్రదింపుల అనంతరమే తదుపరి మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సమాచారం. కర్ణాటక అసెంబ్లీలో మొత్తం 32 మందిని మంత్రివర్గంలోకి తీసుకునే వీలు ఉంటుంది. మంత్రివర్గం కూర్పుపై చర్చలను కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే ముమ్మరం చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పలువురు సీనియర్ మంత్రులను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆ సీనియర్‌లలో ఎంబీ పటేల్, జి పరమేశ్వర, కేజీ జార్జి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, కేబీ గౌడ, లక్ష్మీ హెబ్బాల్కర్, బి సురేష్, సంతోష్ లాడ్



పేర్లు ఉన్నాయి. అసెంబ్లీ స్పీకర్ పదవికి రేసులో సీనియర్ మంత్రులు హెచ్‌ఎం మునియప్ప, హెచ్‌కే పటేల్ ఉన్నారు. కాంగ్రెస్ అధిష్టానం, శివకుమార్, సిద్ధరామయ్య మధ్య సంప్రదింపుల ప్రభుత్వ ఏర్పాటు, పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంపై సీనియర్ నేతలతో పార్టీ అధిష్ఠానం సంప్రదింపులు సాగిస్తోంది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా శివకుమార్‌ను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. కాగా జూన్ 3న డీకే శివకుమార్‌తోపాటు కొద్దిమంది మాత్రమే మంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని తెలుస్తోంది. రాష్ట్ర నాయకత్వం, కాంగ్రెస్ అధిష్ఠానం మధ్య సంప్రదింపుల అనంతరమే తదుపరి మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సమాచారం. కర్ణాటక అసెంబ్లీలో మొత్తం 32 మందిని మంత్రివర్గంలోకి తీసుకునే వీలు ఉంటుంది. మంత్రివర్గం కూర్పుపై చర్చలను కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే ముమ్మరం చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పలువురు సీనియర్ మంత్రులను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆ సీనియర్‌లలో ఎంబీ పటేల్, జి పరమేశ్వర, కేజీ జార్జి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, కేబీ గౌడ, లక్ష్మీ హెబ్బాల్కర్, బి సురేష్, సంతోష్ లాడ్ పేర్లు ఉన్నాయి. అసెంబ్లీ స్పీకర్ పదవికి రేసులో సీనియర్ మంత్రులు హెచ్‌ఎం మునియప్ప, హెచ్‌కే పటేల్ ఉన్నారు. కాంగ్రెస్ అధిష్టానం, శివకుమార్, సిద్ధరామయ్య మధ్య సంప్రదింపుల ఆధారంగానే మంత్రివర్గం తుది కూర్పు ఉంటుందని చెబుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు, మంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని తెలుస్తోంది. రాష్ట్ర నాయకత్వం, కాంగ్రెస్ అధిష్ఠానం మధ్య సంప్రదింపుల అనంతరమే తదుపరి మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సమాచారం. కర్ణాటక అసెంబ్లీలో మొత్తం 32 మందిని మంత్రివర్గంలోకి తీసుకునే వీలు ఉంటుంది. మంత్రివర్గం కూర్పుపై చర్చలను కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే ముమ్మరం చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పలువురు సీనియర్ మంత్రులను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆ సీనియర్‌లలో ఎంబీ పటేల్, జి పరమేశ్వర, కేజీ జార్జి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, కేబీ గౌడ, లక్ష్మీ హెబ్బాల్కర్, బి సురేష్, సంతోష్ లాడ్ పేర్లు ఉన్నాయి. అసెంబ్లీ స్పీకర్ పదవికి రేసులో సీనియర్ మంత్రులు హెచ్‌ఎం మునియప్ప, హెచ్‌కే పటేల్ ఉన్నారు. కాంగ్రెస్ అధిష్టానం, శివకుమార్, సిద్ధరామయ్య మధ్య సంప్రదింపుల ఆధారంగానే పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంపై సీనియర్ నేతలతో పార్టీ అధిష్ఠానం సంప్రదింపులు సాగిస్తోంది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా శివకుమార్‌ను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. కాగా జూన్ 3న డీకే శివకుమార్‌తోపాటు కొద్దిమంది మాత్రమే మంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని తెలుస్తోంది. రాష్ట్ర నాయకత్వం, కాంగ్రెస్ అధిష్ఠానం మధ్య సంప్రదింపుల అనంతరమే తదుపరి మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సమాచారం. కర్ణాటక అసెంబ్లీలో మొత్తం 32 మందిని మంత్రివర్గంలోకి తీసుకునే వీలు ఉంటుంది. మంత్రివర్గం కూర్పుపై చర్చలను కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే ముమ్మరం చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పలువురు సీనియర్ మంత్రులను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆ సీనియర్‌లలో ఎంబీ పటేల్, జి పరమేశ్వర, కేజీ జార్జి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, కేబీ గౌడ, లక్ష్మీ హెబ్బాల్కర్, బి సురేష్, సంతోష్ లాడ్ పేర్లు ఉన్నాయి. అసెంబ్లీ స్పీకర్ పదవికి రేసులో సీనియర్ మంత్రులు హెచ్‌ఎం మునియప్ప, హెచ్‌కే పటేల్ ఉన్నారు. కాంగ్రెస్ అధిష్టానం, శివకుమార్, సిద్ధరామయ్య మధ్య సంప్రదింపుల ఆధారంగానే మంత్రివర్గం తుది కూర్పు ఉంటుందని చెబుతున్నారు. ఆధారంగానే మంత్రివర్గం తుది కూర్పు ఉంటుందని చెబుతున్నారు.

# జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ జాతీయ కమిషన్ గడువు పెంచాలి

**దళిత క్రైస్తవులు ఎస్సీ హోదా పరిశీలన కోసం కమిషన్ క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాలు డిమాండ్**




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 30**

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా పరిశీలనకై కేంద్ర ప్రభుత్వం నియమించిన మాజీ సిజెఐ జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ జాతీయ కమిషన్ గడువు జూన్ 10 న ముగియనుండటంతో కమిషన్ గడువు పెంచాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవసహాయం, డా.బి. ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదె న్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వారు శనివారం సంయుక్తంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ... హిందూ, సిక్కు,బౌద్ధ మతాలలోకి కాకుండా క్రైస్తవ,ముస్లిం మతాలలోకి వెళ్లిన దళితులకు రిజర్వేషన్లు విస్తరింప చేసే విషయంపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం 2022 అక్టోబర్ 6న మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో జాతీయ కమిషన్ ను నియమించిందన్నారు. నియమించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ... కమిషన్ దక్షిణాది రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించలేదన్నారు. కావున కె.జి.బాలకృష్ణన్ కమిషన్ తెలుగు రాష్ట్రాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న, అనుభవిస్తున్న కుల వివక్ష, అణచివేత, అంటరానితనం, ఆకలి, అవమానాలు, హత్యలు,అత్యాచారాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలన్నారు. రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికను తీసుకొని మతంతో సంబంధం లేకుండా దళితులకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. దళితులకు మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 రెసిడెన్షియల్ ఆర్డర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా తరఫున కె.వి.పి.ఎస్, ఎమ్మార్పీఎస్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి), డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి, దళిత రచయితల సంఘం (దరసం), బేడ,బుడగ జంగం హక్కుల పోరాట సమితి, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడుల ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్లి జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ కమీషన్ కలిసి నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దళితుల రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరె కంటి భాస్కర్, ఆంధ్రప్రదేశ్ బేడ, బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎర్రకోట సంకుల మహా లింగప్ప, దళిత జాగృతి అధ్యక్షులు రోజా ఆర్ట్స్ ఉసేని తదితరులు పాల్గొన్నారు.

# బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 30**

ఎమ్మిగనూరు పట్టణం 30వ వార్డు తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన ముల్ల ఉసెన్ పీరా కుమార్తె ముల్ల జరినా అనారోగ్యంతో బాధపడుతూ దురదృష్టవశాత్తు మృతి చెందడం జరిగింది. ఈ విషాద సమాచారం తెలుసుకున్న వెంటనే బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ స్పందించి, 30వ వార్డు ఇంచార్జ్ కొరిశెట్టి విశ్వనాథ కి మరియు కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కొరిశెట్టి మధుబాబు కి సమాచారం అందించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 30వ వార్డు ఇంచార్జ్ కొరిశెట్టి విశ్వనాథ , కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కొరిశెట్టి మధుబాబు , జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్ , సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ , 3వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లి , ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బోయ బజారి , అలాగే బుట్టా శివ నీలకంఠ పిఏ అంజి కలిసి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ తీవ్రమైన విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంత్యక్రియల నిర్వహణ కోసం ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబానికి ధైర్యం మరియు మానసిక బలం కల్పించారు.

# దేశంలో రోజుకు 3,400 అదనపు మరణాలు

**మరో ఐదు రోజులు ఇలాగే కొనసాగితే**

**ఈ సంఖ్య 30వేలకు చేరే అవకాశం**

**తీవ్రమైన ఎండలు, వడగాలుల బీభత్సానికి పిట్టల్లా రాలిపోతున్న జనం**

**ఐదు రాష్ట్రాల్లోనే అత్యధిక మరణాలు**

**కాలిఫోర్నియా : పల్లె వెలుగు మే 30**



ఎండలు మండిపోతున్నాయి. భరించలేని ఉక్కపోత, వేడిగాలులతో జనం ఉక్కిరిబిక్కిరైపోతున్నారు. భానుడి భగభగలతో ఎన్నడూ లేనంతగా ఆకాశంపై నుంచి నిప్పుల వర్షం కురుస్తోందా అన్నట్టుగా వాతావరణ పరిస్థితులు మారిపోయాయి. ఈ నేపథ్యంలోనే దేశవ్యాప్తంగా వడగా లులు బీభత్సం సృష్టిస్తున్న వేళ 'అమెరికాలోని కాలిఫోర్నియా బర్కిలీ వర్సిటీ'లోని ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్ అధ్యయనం సంచలనాత్మకమైన విషయాలను వెల్లడించింది. దేశంలో తీవ్రమైన ఎండ, వడగాలులతో రోజుకు సగటున సుమారు 3,400 అదనపు మరణాలు సంభవిస్తున్నట్టు అంచనా వేసింది. ఇదే అధ్యయనం మరో భయంకరమైన విషయాన్నీ వెల్లడించింది. ఈ వడగాల్పుల తీవ్రత వరుసగా మరో ఐదు రోజుల పాటు కొనసాగితే, ఆ మరణాల సంఖ్య ఏకంగా 30 వేల వరకు చేరుకునే అవకాశం ఉందని హెచ్చరించింది. పర్యావరణ మార్పులు దేశంలోని ప్రజల మరణాలకు ఎలా కారణం అవుతున్నాయనేది ఈ అధ్యయనం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి అమెరికాలోని 'యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీ'కి చెందిన 'ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్' పరిశోధకులు పియూష్ నారంగ్, అశోక్ గాడ్గిల్ ఈ అధ్యయనం చేశారు. భారత్‌లోని ఆయా రాష్ట్రాల్లో ఈ మరణాలను అంచనా వేసేందుకు ఈ అధ్యయన బృందం దేశంలోని 10 నగరాల్లో తీవ్రమైన ఎండ, వడగాలుల సంబంధిత మరణాలను విశ్లేషించింది. ఈ అధ్యయనం ఫ్రాంటియర్స్ ఇన్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ అనే జర్నల్‌లో ప్రచురితమైంది. దేశంలోని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) నుంచి సేకరించిన జిల్లా స్థాయి మరణాల రికార్డులు, 2024 జనాభా అంచనాలను విశ్లేషించి పరిశోధకులు ఈ నివేదికను రూపొందించారు. 'అదనపు మరణాల' డేటా ఆధారంగా విపరీతమైన వేడి వల్లే సంబంధిత మరణాలు పెరుగుతున్నాయని ప్రపంచవ్యాప్త అధ్య యనాలు చెబుతున్నప్పటికీ భారత్‌లోని పలు రాష్ట్రాల్లో వడగాలులు మరణాలను ఎలా ప్రభావితం చేస్తా యనే దానిపై సరైన సమాచారం అందుబాటులో లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ క్రమంలోనే నమోదైన 'అదనపు మరణాలు' డేటా ఆధారంగా పరిశోధకులు ఈ నివేదికను రూపొందించారు. ప్రజారోగ్యం విభాగంలో 'అదనపు మరణాలు' అనేది ఒక నిర్దిష్టమైన కొలమానంగా చెబుతుంటారు. అకస్మాత్తుగా సంభవించే ప్రకృతి వైపరీత్యాలు, మహమ్మారులు, తీవ్రమైన వడగాల్పుల సమయంలో సాధారణం సంఖ్య కంటే ఎక్కువగా నమోదయ్యే మరణాలనే 'అదనపు మరణాలు' అని పరిగణిస్తారు. ఆ మరణాల ఆధారంగానే పరిశో ధకులు ఈ నివేదికను రూపొం దించారు. గత కొన్ని రోజులుగా మధ్యప్రదేశ్, రాజస్తా న్, ఉత్తర్‌ప్రదేశ్, హర్యా నాలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలను మించిపోయాయి. ఉత్తర, మధ్య, తూర్పు భారతదేశంలో తీవ్రమైన వడగాలులు నమోదవుతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సంభవించే మొత్తం ఎండ మరణాల్లో సింహభాగం ఈ ఐదు రాష్ట్రాల్లోనే కేంద్రీకృతమై ఉన్నట్టు అధ్యయనం గుర్తించింది. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, గుజరాత్ రాష్ట్రాల్లోనే అత్యధికంగా మరణాలు నమోదవు తున్నాయని తెలిపింది. ఐదు రోజుల వడగాలుల సమయంలో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే సుమారు 8,100 అదనపు మర ణాలు సంభవించాయని వెల్లడించింది. అదే సమ యంలో అహ్మదాబాద్, జైపూర్, సూరత్ వంటి రాష్ట్రాల్లో ఒక్కోసారి 250కి పైగా అదనపు మరణాలు సంభవించాయని తమ నివేదికలో పేర్కొంది. వంద జిల్లాల్లోనే 44 శాతం అదనపు మరణాలు. దేశంలో కేవలం కొన్ని ప్రాంతాల్లోనే ఈ తీవ్రమైన వడగాల్పుల ముప్పు ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఒక ఐదు రోజుల పాటు తీవ్రమైన హీట్‌వేవ్ వస్తే సంభవించే అదనపు మరణాలలో 44 శాతం మరణాలు వంద జిల్లాల్లోనే నమోదయ్యే అవకాశం ఉందని ఈ అధ్యయనం గుర్తించింది. ఇక్కడ ఇంకో ఆసక్తికర విషయమేమిటంటే ఈ వంద జిల్లాల్లో దేశ జనాభాలో దాదాపు మూడో వంతు ప్రజలు నివసిస్తున్నారు. మైదాన ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 45 డిగ్రీలు దాటితే హీట్ వేగా ప్రకటిస్తారు. అదే సమయంలో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటే వాటిని 'తీవ్రమైన వడగాలులు'గా వర్గీకరిస్తారు. ప్రస్తుతం దేశంలోని చాలా ప్రాంతాల్లో 45 డిగ్రీల దాటిన వేళ ఈ అధ్యయనం ప్రభుత్వానికి మేలుకొలుపు అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముప్పు తీవ్రతను బట్టి కేంద్రం నిధులివ్వాలి. " తీవ్ర వేడి కారణంగా దేశవ్యాప్తంగా ఒకే రోజు సుమారు 3,400 అదనపు మరణాలు సంభవిస్తున్నాయని మేము అంచనాకు వచ్చాం. ఐదు రోజుల వడగాలుల వల్ల దాదాపు 30 వేల మంది మరణిస్తారు. ఎండల వల్ల తీవ్రంగా నష్టపోతున్న ఐదు రాష్ట్రాలు దేశ జీడీపీకి (జీడీపీ) అందిస్తున్న వాటా కేవలం 29 శాతం. కానీ మరణాల భారంలో వీటి వాటా 66 శాతంగా ఉంది. అంటే వెనుకబడిన రాష్ట్రాలపై వాతా వరణ మార్పుల ప్రభావం 2.3 రెట్లు ఎక్కువ పడుతోంది. అం దుకే నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ , వాతావరణ మార్పులపై జాతీయ కార్యా చరణ ప్రణాళిక కింద ఇచ్చే కేంద్ర నిధులను కేవలం జీడీపీ ఆధారంగా ఇవ్వకుండా, ముప్పు తీవ్రతను బట్టి ఇస్తే బాగుంటుంది" అని పరి శోధకులు అభిప్రాయపడ్డారు.దేశంలో కేవలం కొన్ని ప్రాంతాల్లోనే ఈ తీవ్రమైన వడగాల్పుల ముప్పు ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఒక ఐదు రోజుల పాటు తీవ్రమైన హీట్‌వేవ్ వస్తే సంభవించే అదనపు మరణాలలో 44 శాతం మరణాలు వంద జిల్లాల్లోనే నమోదయ్యే అవకాశం ఉందని ఈ అధ్యయనం గుర్తించింది. ఇక్కడ ఇంకో ఆసక్తికర విషయమేమిటంటే ఈ వంద జిల్లాల్లో దేశ జనాభాలో దాదాపు మూడో వంతు ప్రజలు నివసిస్తున్నారు. మైదాన ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 45 డిగ్రీలు దాటితే హీట్ వేగా ప్రకటిస్తారు. అదే సమయంలో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటే వాటిని 'తీవ్రమైన వడగాలులు'గా వర్గీకరిస్తారు. ప్రభుత్వానికి మేలుకొలుపు అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# సిద్ధరామయ్య రాజీనామా ఆమోదం

**బెంగళూరు : పల్లె వెలుగు మే 30**

కర్నాటక సీఎం సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆమోదించారు. ఆయన మధ్యప్రదేశ్ పర్యటనలో ఉండటంతో గురువారం లోక్‌భవన్‌కు వెళ్లిన సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ప్రభుశంకర్‌కు అందజేసిన విషయం తెలిసిందే. అనంతరం అర్ధరాత్రి బెంగళూరుకు చేరుకున్న గవర్నర్ శుక్రవారం ఉదయం అధికారికంగా సిద్ధరామయ్య రాజీనామాను ఆమోదించారు. అదే సమయంలో సిద్ధరామయ్య నేతృత్వంలోని మంత్రివర్గాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్టు గవర్నర్ లోక్‌భవన్ నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు సిద్ధరామయ్య తాత్కాలిక ముఖ్యమంత్రిగా కొనసాగుతారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనాయకులతో సిద్ధరామయ్య భేటీ పలువురు సీనియర్ నేతలతో కలిసి ఢిల్లీకి వెళ్లిన సిద్ధరామయ్య శుక్రవారం కాంగ్రెస్ అగ్రనాయకులతో భేటీ అయ్యారు. మల్లికార్జున ఖర్గేను సిద్ధరామయ్య కలవగా, రాహుల్ గాంధీ, ఖర్గేలను డీకే శివకుమార్ కలిశారు. అనంతరం కర్నాటక తదుపరి ముఖ్యమంత్రి ఎంపికతో పాటు కొత్త మంత్రివర్గ కూర్పుపై చర్చలు జరిగినట్టు సమాచారం. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నట్టు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. అదే విధంగా ఈ సమావేశంలో రాజ్యసభ ఎన్నికల అభ్యర్థులు, ఎమ్మెల్సీ స్థానాలకు పేర్లు ఖరారు చేయడంతో పాటు కొత్త మంత్రివర్గ ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్టు వెల్లడించాయి. నలుగురు ఉప ముఖ్యమంత్రుల నియామకం సిద్ధరామయ్య క్యాబినెట్‌లో ఉన్న



పలువురు మంత్రులకు డీకే శివకుమార్ నేతృత్వంలోని కొత్త మంత్రివర్గంలో చోటు దక్కకపోవచ్చని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రభుత్వంలో సామాజిక, ప్రాంతీయ సమతుల్యతను కాపాడేందుకు నలుగురు ఉప ముఖ్యమంత్రులను నియమించవచ్చని పార్టీ వర్గాలు సూచించాయని సమాచారం. అలాగే సిద్ధరామయ్య రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్నామనే సంకేతం ఇచ్చేలా ఆయన కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్రకు క్యాబినెట్‌లో చోటు కల్పించి కీలక శాఖ అప్పగించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం (సీఎల్పీ)ను శనివారం ఖరారు చేసినట్టు తెలిసింది. అనంతరం డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే తేదీని అధికారికంగా ప్రకటించే అవకాశమున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కర్నాటకలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ రెండు స్థానాలను సులభంగా గెలుచుకునే స్థితిలో ఉండగా, మూడో స్థానంపైనా ఆధిక్యం సాధించే అవకాశమున్నట్టు సమాచారం. మూడు రాజ్యసభ స్థానాల్లో రెండు స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల ప్యానెల్‌ను రణదీప్ సుర్జేవాలా అధిష్ఠానానికి సమర్పించనుండగా, మల్లికార్జున ఖర్గేను మళ్లీ రాజ్యసభకు పంపే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

అలాగే రాష్ట్రంలోని ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి సంభావ్య అభ్యర్థుల జాబితాను కూడా పార్టీ అధిష్ఠానానికి అందించనున్నారు. జైపూర్‌లో సిద్ధరామయ్య. డీకే శివకుమార్ గురువారం అర్ధరాత్రి ఢిల్లీలోని చాణక్యపురిలో ఉన్న కర్నాటక భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, " ఈరోజు వాతావరణం బాగా లేదు. మా సీఎం జైపూర్‌లో దిగారు. అలాగే సిద్ధరామయ్య రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్నామనే సంకేతం ఇచ్చేలా ఆయన కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్రకు క్యాబినెట్‌లో చోటు కల్పించి కీలక శాఖ అప్పగించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం (సీఎల్పీ)ను శనివారం ఖరారు చేసినట్టు తెలిసింది. అనంతరం డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే తేదీని అధికారికంగా ప్రకటించే అవకాశమున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కర్నాటకలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ రెండు స్థానాలను సులభంగా గెలుచుకునే స్థితిలో ఉండగా, మూడో స్థానంపైనా ఆధిక్యం సాధించే అవకాశమున్నట్టు సమాచారం. మూడు రాజ్యసభ స్థానాల్లో రెండు స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల ప్యానెల్‌ను రణదీప్ సుర్జేవాలా అధిష్ఠానానికి సమర్పించనుండగా, మల్లికార్జున ఖర్గేను మళ్లీ రాజ్యసభకు పంపే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే తేదీని అధికారికంగా అలాగే రాష్ట్రంలోని ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి సంభావ్య అభ్యర్థుల జాబితాను కూడా తీవ్ర గాలివానల వల్ల విమాన ప్రయాణంలో తీవ్ర అంతరాయం ఏర్పడింది" అని అన్నారు. మరోవైపు జైపూర్‌లో రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్, సిద్ధరామయ్య, రణదీప్ సుర్జేవాలాలను విమానాశ్రయంలో కలిశారు.

# కరిగిపోతున్న విదేశీ మారకం

**ముంబయి : పల్లె వెలుగు మే 30**

ఆరు రెట్లు పెరిగిన డాలర్ల చెల్లింపు 20 శాతం పెరిగిన ఫేక్ కరెన్సీ. రూపాయి పతనం ఫలితం. వృద్ధి రేటు 6.9 శాతమే. ఆర్బీఐ వార్షిక నివేదిక వెల్లడి. మోడీ ఆర్థిక విధానాలు విదేశీ మారకం నిల్వలకు చిల్లు పెడుతున్నా యి. వాణిజ్య లోటు పెరగడం, విదేశీ అప్పుల చెల్లింపులతో దేశం నుండి డాలర్లు భారీగా బయటకు తరలిపోతున్నాయి. ఈ పరిణామంపై ప్రభుత్వం, కేంద్ర బ్యాంకు ఆందోళనలో ఉన్నాయని స్పష్టమవుతోంది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2025-26లో దేశం నుండి బయటకు వెళ్లిన మొత్తం డాలర్ల పరిమాణం.. లోపలికి వచ్చిన వాటి కంటే 30.8 బిలియన్ డాలర్లు ఎక్కువ (దాదాపు రూ.2.90 లక్షల కోట్లు)గా ఉంది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆరు రెట్లకు పైగా పెరగడం తీవ్ర ఆందోళకరం. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని సెంట్రల్ బోర్డ్ ఆమోదించిన 'ఆర్బీఐ వార్షిక నివేదిక 2025-26'ను శుక్రవారం విడుదల చేసింది. ఆ వివరాలు.. 2023-24 వరకు డాలర్ చెల్లింపులు మిగులుగా ఉన్నాయి. గడిచిన రెండేండ్ల లో ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో పెరిగిన వాణిజ్య లోటుకు తోడు భారత్‌లోకి వచ్చే నికర విదేశీ పెట్టుబడులు భారీగా క్షీణించాయి. దీంతో 2025-26లో చెల్లింపుల సమతుల్యత లోటు మరింత పెరిగింది. ఈ లోటును పూర్తిగా ఆర్బీఐ విదేశీ మారక నిల్వల నుంచి చెల్లించారు. దీనివల్ల దేశ విదేశీ మారక నిల్వలు



గణనీయంగా తగ్గాయి. మరోవైపు 2026 మే 22తో ముగిసిన వారానికి భారత విదేశీ మారక నిల్వలు మరోసారి భారీగా క్షీణించాయి. ఈ ఒక్క వారంలోనే నిల్వలు 7.51 బిలియన్ డాలర్లు తగ్గి 681.38 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గ్లోబల్ మార్కెట్ ఒడిదొడుకులు, అంతర్జాతీయ పరిణామాల మధ్య రూపాయి విలువను స్థిరంగా ఉంచేందుకు ఆర్బీఐ డాలర్లను విక్రయించడం దీనికి ప్రధాన కారణంగా ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. రూ.500 నోట్లకు డిమాండ్. 2025-26లో బ్యాంకింగ్ వ్యవస్థలో చలామణిలో ఉన్న రూ.500 నోట్ల సంఖ్య 11.2 శాతం పెరిగింది. 2025 మార్చి నాటికి 6,34,458 లక్షలుగా ఉన్న ఈ నోట్ల సంఖ్య, 2026 మార్చి నాటికి 7,05,482 లక్షలకు చేరుకుంది. విలువ పరంగా చూస్తే ఇవి రూ.31.72 లక్షల కోట్ల నుంచి రూ.35.27 లక్షల కోట్లకు పెరిగాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న మొత్తం కరెన్సీ నోట్లలో సంఖ్యాపరంగా 41.2 శాతం వాటా, విలువ పరంగా ఏకంగా 86 శాతం వాటా ఒక్క రూ.500 నోటుదే కావడం గమనార్హం. కాగా.. సంఖ్యాపరంగా రూ.10 నోటు 16.1 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. మొత్తంగా చూస్తే బ్యాంకింగ్ వ్యవస్థలో చలామణిలో ఉన్న మొత్తం నోట్ల విలువ 11.9 శాతం, సంఖ్య 10.5 శాతం పెరగడం దేశ ఆర్థిక వ్యవస్థలో నగదుకు ఉన్న డిమాండ్‌ను సూచి స్తోంది. కేవలం ఏడాదిలో నకిలీ నోట్లు 20 శాతం పెరుగుదల బ్యాంకింగ్ వ్యవస్థను నకిలీ నోట్ల బెడద తీవ్రంగా వేధిస్తోందని ఆర్బీఐ ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో అందు బాటులో ఉన్న ఏకైక పెద్ద నోటు రు.500. ఇపుడు దీనికి డూప్లికెట్ తయారు చేసేస్తున్నారు. మార్కెట్ లలో సర్కులేట్ అవుతూనే ఉన్నది. ముఖ్యంగా రూ.500 నకిలీ నోట్ల చలామణి గత ఏడాదితో పోలిస్తే ఏకంగా 20 శాతం పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరం లో 1,17,722 నకిలీ రూ.500 నోట్లను గుర్తించగా.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆ సంఖ్య 1,41,907 నోట్లకు చేరింది. వీటితో పాటు 2025-26లో 30,591 నకిలీ రూ.200 నోట్లను కూడా అధికారులు గుర్తించారు. మొత్తంగా బ్యాంకింగ్ వ్యవస్థలో నకిలీ నోట్ల బెడద 5.7 శాతం మేర పెరిగినట్టు ఆర్బీఐ పేర్కొంది. మరోవైపు, 2023 మే నెలలో ఉపసంహరించుకున్న రూ.2 వేల నోట్లలో.. 2026 మార్చి 31 నాటికి 98.45 శాతం నోట్లు తిరిగి బ్యాంకులకు చేరినట్టు కేంద్ర బ్యాంకు తన నివేదికలో స్పష్టం చేసింది. నకిలీ నోట్లను నివారించడంలో బిజెపి సర్కార్ విఫలమవుతుం దని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సర్ విధులు నిర్వహించే అధికారులకు ప్రత్యేక నెలవేతనం ఇవ్వండి



ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) విధులు నిర్వహిస్తున్న ఓటరు నమోదు అధికారులు (ఈఆర్‌ఓ), సహాయ ఓటరు నమోదు అధికారు (ఏఈఆర్‌ఓ)లకు ఒక నెల వేతనం ప్రత్యేకంగా ఇవ్వాలని డిప్యూటీ కలెక్టర్ల సంఘం (డీసీఏ) కోరింది. ఈ మేరకు తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) సుదర్శన్‌రెడ్డిని శుక్రవారం డీసీఏ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో కలిసి వినతిపత్రం అందజేశారు. భారత ఎన్నికల సంఘం సవరించిన దాని ప్రకారం బీఎల్‌ఓ, సూపర్‌వైజర్లకు పారితోషికం, ఈఆర్‌ఓ, ఏఈఆర్ ఓలకు గౌరవ వేతనాల అమలుపై చర్చించామని తెలిపారు. ఇదే కాకుండా సర్ విధులు నిర్వహించే ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓలకు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఇచ్చినట్టుగానే ఒకనెల ప్రత్యేక వేతనం కూడా ఇవ్వాలని కోరారు. 2025-26కు సంబంధించి బీఎల్‌ఓలు, సూపర్వై జర్లకు చెల్లించాల్సిన పారితోషికం రాష్ట్రంలో ఇప్పటివరకు అందలేదని తెలిపారు. భారత ఎన్నికల సంఘం సవరించిన దాని ప్రకారం పారితోషికం బీఎల్‌ఓలకు రూ.12 వేలు, సూపర్వైజర్లకు రూ.18 వేలు, ఏఈఆర్‌ఓ లకు రూ.25 వేలు, ఈఆర్‌ఓలకు రూ.30 వేల చొప్పున చెల్లించాలని కోరారు. ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలకు సైతం రెమ్యూనరేషన్ పెంచుతూ ప్రతిపాదనలు చేసిందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం సవరించిన రేట్ల ప్రకారం పారితోషికం, గౌరవ వేతనాల చెల్లింపునకు అవసరమైన బడ్జెట్ కేటాయించాలని కోరారు. దీనిపై సుదర్శన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. సాధ్యమైనంత త్వరలోనే అన్ని అంశాలపై సానుకూల నిర్ణయం వస్తుందని స్పష్టం చేశారు.

# 'శ్రీనివాస మంగాపురం- రిలీజ్ డేట్ ఫిక్స్



డైరెక్టర్ అజయ్ భూపతి దర్శ కత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'శ్రీనివాస మంగాపురం'. హీరోగా జయకృష్ణ ఘట్టమనేని పరిచయం అవుతున్నారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడిగా, మహేష్ బాబు అన్న కొడుకుగా భారీ అంచనాల మధ్య ఆయన ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రంతో బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని తెలుగు తెరకు పరిచయం అవు తున్నారు. నిర్మాత అశ్వినీ దత్ సమర్పణలో, జెమినీ కిరణ్ తన 'చందమామ కథలు' బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా శ్రీను- మంగా పాత్రలని పరిచయం చేస్తూ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో జయకృష్ణ మాట్లాడుతూ,' తాతయ్య నాకు దేవుడితో సమానం. ఇది నా తొలి చిత్రం. అజయ్ భూపతి ఈ కథ చెప్పినప్పుడు ఇందులో ఉన్న ఎమోషన్స్, నా పాత్రలోని డెప్త్ చాలా ఆకట్టు కున్నాయి. ఈ క్యారెక్టర్ ద్వారా నన్ను నేను ఛాలెంజ్ చేసుకోవచ్చని, నటుడిగా నిరూపించుకునే అవ కాశం దొరుకుతుందని భావిం చానుఅని తెలిపారు. 'సూపర్ స్టార్ కృష్ణ క్వాలిటీస్ జయకృష్ణలో ఉన్నాయి. కచ్చితంగా జయకృష్ణ చాలా పెద్ద హీరో అవుతాడు. ఈ సినిమా ఆడియో ఖచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది అని డైరెక్టర్ అజయ్ భూపతి చెప్పారు. తమ్మారెడ్డి భరద్వాజ , డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు , ఆదిశేషగిరిరావు తదితరులు ఈ సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. కె. రాఘవేంద్ర రావు మాట్లాడుతూ,' 'శ్రీనివాస మంగాపురం' అనే పేరు పెట్టడమే ఈ సినిమా మొదటి విజయంఅని అన్నారు. 'ఈ సినిమా జూలై 9 మీ ముందుకు వస్తోంది అని అశ్వినీ దత్ చెప్పారు.

# ఆద్యంతం నవ్వించే సినిమా



శరణ్య-సుధీక్ష సమర్పణలో స్కంద ఫిల్మ్స్ బ్యానర్ మీద 'మన డాక్టర్ బాబే' అనే సినిమాని కృతాక్షి నిర్మిస్తున్నారు. ఈ మూవీతో శ్రీ స్కంద హీరోగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాకి చలపతి కుమార్ పువ్వల స్టోరీ, స్క్రీన్ ప్లే అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ లాంచ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ, 'టీజర్ ఆద్యంతం వినోదభరితంగా ఉంది. ఇలాంటి మంచి కామెడీ సినిమాలు రావాలి. టైటిల్‌లో డాక్టర్, మన అని పదాలు అంటే కచ్చితంగా హిట్ అవు తుంటాయి. ఇలాంటి ప్రాజెక్టులకు తోడుగా నిలబడిన అలీ, రాజీవ్ కనకాలకి థ్యాంక్స్. ఏవీఎస్ కూతురు శాంతి మళ్లీ కం బ్యాక్ ఇవ్వడం ఆనందంగా ఉందిఅని అన్నారు. 'ఇది చాలా మంచి కథ. ఇలాంటి సెన్సిటీవ్ పాయింట్‌ను జాగ్రత్తగా తెరకెక్కించాం. టీజర్ చూసి కేవలం యూత్ సినిమా అని అనుకోకండి. ఇది కంప్లీట్ ఫ్యామిలీ మూవీ. క్లైమాక్స్ వరకు నవ్వుతూనే ఉంటారు. ఈవీవీ, జంధ్యాల సినిమాల్లా ఉంటుంది. కామెడీ సినిమాలు రావాలి. టైటిల్‌లో డాక్టర్, మన అని పదాలు అంటే కచ్చితంగా హిట్ అవు తుంటాయి. ఇలాంటి ప్రాజెక్టులకు తోడుగా నిలబడిన అలీ, రాజీవ్ కనకాలకి థ్యాంక్స్. ఏవీఎస్ కూతురు ప్రతీ ఫ్యామిలీ ఈ చిత్రానికి కనెక్ట్ అవుతుంది. నేను ఈ చిత్రాన్ని చూశాను. మంచి సినిమా చేశాను అనే ఫీలింగ్ నాకు కలిగింది అని హీరో శ్రీ స్కంద చెప్పారు. దర్శకుడు చలపతి కుమార్ మాట్లాడుతూ, 'ప్రతీ సీన్‌కు ఆడియెన్స్ కచ్చితంగా నవ్వుతారు. ఇలాంటి కాన్సెప్ట్‌కి ఓ చిన్న లేయర్ ఉంటుంది. ఆ లేయర్‌ను దాటలేదు. ఫక్తు ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉంటుంది. చివరకు థియేటర్ నుంచి కన్నీటి చెమ్మతో బయటకు వెళ్తారు- అని తెలిపారు. నిర్మాత కృతాక్షి మాట్లాడుతూ, 'మా సిని మాకి అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# 'కరికాడ' (అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ



కన్నడలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'కరికాడ'. నటరాజ్ హీరోగా ఆయన సొంత బ్యానర్లో ఈ సినిమా నిర్మితమైంది. యశ్ శెట్టి కీలకమైన పాత్రను పోషించిన ఈ సినిమాలో,నిరీక్ష శెట్టి కథానాయికగా కనిపిస్తుంది. వెంకటేశ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఈ ఏడాది ఫిబ్రవరి 6వ తేదీన థియేటర్లకు వచ్చింది. అలాంటి ఈ సినిమా ఈ నెల 29వ తేదీ నుంచి 'అమెజాన్ ప్రైమ్' లో స్ట్రీమింగ్ అవుతోంది. కన్నడతో పాటు తెలుగులోను అందుబాటులోకి వచ్చింది. అది అడవిని ఆనుకుని ఉన్న ఒక మారుమూల గ్రామం. ఆ గ్రామానికి ఓ మోతుబరి రైతు భూపతి (బల్ రాజ్) ప్రెసిడెంట్ గా ఉంటాడు. అతనికి మల్లి (యశ్ శెట్టి) కాంత (విపిన్ ప్రకాశ్) అనే ఇద్దరు కొడుకులు ఉంటారు. ఇక జార్జ్ అనే యువకుడు కూడా ప్రెసిడెంట్ కి నమ్మకస్తుడిగా ఉంటాడు. ప్రెసిడెంట్ మేనకోడలు 'కనక' ( నిరీక్ష) ఆ ఇంట్లోనే పెరుగుతుంది. ఆమె పేరుతో భూమి ఉండటం వలన, తన కొడుకు 'కాంత'కి ఇచ్చి పెళ్లి చేయాలని భూపతి నిర్ణయించుకుంటాడు. అయితే ఆమె 'కాడ'ను ఇష్టపడుతూ ఉంటుంది. 'కాడ'కి వయసు పైబడిన తండ్రి తప్ప మరెవరూ లేరు. అతను తన కష్టాన్ని నమ్ముకుని బ్రతుకుతుంటాడు. అడవి పందులను వేటాడటంలో ఆయనకి మంచి నైపుణ్యం ఉంటుంది. చేనులోకి అడవిపందులు రాకుండా అతను కాపలా కాస్తూ ఉంటాడు. అక్కడ అతనిని 'కనక' రహస్యంగా కలుస్తూ ఉంటుంది. అయితే ఆమె కలవారి అమ్మాయి కావడం వలన, కాడ పెద్దగా ఆసక్తిని చూపించడు. ఆమె మనసులో ఏముందనేది భూపతికి అర్థమైపోతుంది. 'కనక' గనుక 'కాడ'ను పెళ్లి చేసుకుంటే తన కుటుంబ పరువు ప్రతిష్ఠలు దెబ్బతింటాయి. అంతేకాదు కనక పేరుతో ఉన్న భూమి తన చేజారిపోతుందని భూపతి భావిస్తాడు. అందువలన కాడ అడ్డు తొలగించుకోవాలని భావిస్తాడు. అందుకోసం అతను తన ఇద్దరు కొడుకులను రంగంలోకి దింపుతాడు. ఆ ముగ్గురూ కలిసి ఏం చేస్తారు? వారి కారణంగా 'కాడ'కి ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయి? అనేది మిగతా కథ.ఇక సినిమా చివరిలో ఒక ట్విస్ట్ ఉంటుంది. ఆడియన్స్ గెస్ చేయని ఆ ట్విస్ట్ థ్రిల్ ఫీలయ్యేలా చేస్తుంది. కెమెరా పనితనం .. నేపథ్య సంగీతం ఫరవాలేదు. ఎడిటింగ్ వైపు నుంచి చూస్తే, ట్రిమ్ చేయవలసిన సన్నివేశాలు కనిపిస్తాయి. యాక్షన్ ను తప్ప మరే అంశాన్ని వాడుకోలేకపోయారు. ప్రధానమైన కథ ఆసక్తికరంగానే ఉన్నప్పటికీ, అదనంగా జోడించిన అంశం అయోమయానికి గురిచేసిందని చెప్పాలి.

# యువతని మెప్పించే'రిస్క్



'సంపంగి,16వంటి చిత్రాలకు చార్ట్ బస్టర్ మ్యూజిక్ అందించిన ఘంటాడి కృష్ణ స్వీయ సంగీత దర్శక, నిర్మాణంలో రూపొందిన చిత్రం 'రిస్క్'. సందీప్ అశ్వ, సన్యా ఠాకూర్ ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ రెండో వారంలో ఈ సినిమా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి మాట్లాడుతూ,'రిస్క్. టైటిల్ చాలా బాగుంది. ట్రైలర్ చూసిన తర్వాత ఈ సినిమాను థియేటర్‌లో చూడా లని నిర్ణయించుకున్నాను. ఇది యువతకు బాగా నచ్చే సినిమా అనిపిస్తోంది అని తెలిపారు. 'అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమా ఇది. ఈ సినిమాను జూన్ రెండో వారంలో విడుదల చేస్తున్నాంఅని హీరో సందీప్ చెప్పారు. దర్శకుడు ఘంటాడి కృష్ణ మాట్లాడుతూ,'సంగీత దర్శకుడిగా నన్నెంతో ఆదరించారు. దర్శకుడిగా ఇది నా తొలి చిత్రం. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ చిత్రానికి మంచి పాటలు అందించాను. మ్యూజి కల్‌గా కూడా సినిమా ప్రేక్షకులకు మరింత చేరువ అవుతుంది. దర్శకుడిగా నాకు మంచి గుర్తింపు తెచ్చే సినిమా ఇది అని అన్నారు.

# 'రోమాంచకం' ఫస్ట్ లుక్ రిలీజ్




సందీప్ రెడ్డి వంగా బ్యానర్‌లో మ్యూజికల్ కామెడీ.. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.మరోవైపు, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్' (రాజూఅతీత్) 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషన్ కుమార్, ప్రభాకర్ రెడ్డి వంగా సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# రణ్‌వీర్ సింగ్‌పై నిషేధం -తీవ్రంగా స్పందించిన రామ్ గోపాల్ వర్మ

రణ్‌వీర్ సింగ్‌పై మూడేళ్ల నిషేధం విధించిన ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్ .ఈ ఫెడరేషన్ అనేది ఎలాంటి కోర్టు లేదా ప్రభుత్వ నియంత్రణ సంస్థ కాదన్న వర్మ. రణ్‌వీర్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే కిలోమీటర్ పొడవున నిర్మాతలు క్యూ కడతారని వ్యాఖ్య. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్‌పై ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్ మూడేళ్ల పాటు నిషేధం విధించడం దేశవ్యాప్తంగా సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనంగా మారింది. ప్రతిష్టాత్మక 'డాన్-3' సినిమా నుండి రణ్‌వీర్ తప్పుకోవడం వల్ల నిర్మాతలకు కోట్లలో నష్టం వాటిల్లిందనే కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ వివాదంపై సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందిస్తూ రణ్‌వీర్ సింగ్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఎక్స్ వేదికగా ఆర్జీవీ సినీ ఎంప్లాయీస్ యూనియన్ వ్యవస్థపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రణ్‌వీర్‌ను కాదు.. ముందుని బ్యాన్ చేయాలి" అంటూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సినీ యూనియన్ వ్యవస్థ చాలా పాతబడిపోయిందని, పరిశ్రమలో తమ పట్టును కోల్పోకుండా ఉండటానికే ఇటువంటి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఇది కార్మికుల రక్షణ కోసం చేస్తున్న పని కాదని కొట్టిపారేశారు. ఈ ఫెడరేషన్ అనేది ఎలాంటి కోర్టు లేదా ప్రభుత్వ నియంత్రణ సంస్థ కాదు.. ఇదొక 'కంగారూ కోర్ట్' లాంటిదని ఆర్జీవీ అభివర్ణించారు. రణ్‌వీర్ సాధిస్తున్న భారీ విజయాలను చూసి ఓర్వలేక, కొంతమంది ఒక అజెండాతో ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. రణ్‌వీర్ వల్ల ఐదు లక్షల మంది కార్మికుల పొట్ట కొట్టారనడం పెద్ద అబద్ధమని, ఇండస్ట్రీలో కార్మికుల జీవనోపాధి ఎప్పుడూ ఒక్క నటుడిపైనో లేదా ఒక్క ప్రాజెక్ట్ పైనో ఆధారపడి ఉండదన్నారు. ఇది కేవలం ఒక నిర్మాతకు, హీరోకు మధ్య ఉన్న ప్రైవేట్ కాంట్రాక్ట్ వివాదమని, దీనిని సివిల్ కోర్టులు చూసుకుంటాయని స్పష్టం చేశారు."థియేటర్లలో టిక్కెట్లు అమ్మేది రణ్‌వీర్ సింగ్ లాంటి స్టార్స్ మాత్రమే, ఫెడరేషన్ కాదు. రణ్‌వీర్ లాంటి స్టార్స్ వల్లే లక్షలాది మంది కార్మికులకు ఉపాధి దొరుకుతోంది. వారు ఉన్నారు కాబట్టే ఇండస్ట్రీ ఉంది, ఈ ఫెడరేషన్ కూడా ఉంది. రణ్‌వీర్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఆయన ఇంటి ముందు రేపు పొద్దున్నే ఒక కిలోమీటర్ పొడవున నిర్మాతలు బ్లాంక్ చెక్కులతో క్యూ కడతారు. కాబట్టి ఇద్దరి మధ్య ఉన్న సివిల్ వివాదంలోకి వేలు పెట్టకండి" అని ఆర్జీవీ హితవు పలికారు. గతంలో షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్', 'డాన్ 2' చిత్రాల తర్వాత, 2023లో ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్‌తో 'డాన్ 3' ప్రకటించారు. కానీ ఇప్పుడు తలెత్తిన వివాదాల వల్ల రణ్‌వీర్ దీని నుండి తప్పుకోవడంతో బాలీవుడ్‌లో సరికొత్త చర్చకు దారితీసింది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguews9@gmail.com